

16లో...

## సెమిస్ దశకు కబడ్డీ పోటీలు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

ఆదివారం 30, అక్టోబర్ 2022 16 పేజీలు




- ఓ కుటుంబ ఆస్తి వ్యవహారంలో అక్రమ మ్యుటేషన్
- తమ్ముడి అనుమతి లేకుండానే హక్కుల బదలాయింపు
- ధరణి లొసుగుల ఆసరాగా రెవెన్యూ దోపిడీలు
- 1/70 నిబంధనలకు నిప్పుపెట్టి దొంగ వారసత్వాలు

### పూర్వపు సత్తుపల్లి తహసీల్దార్‌పై..

# క్రిమినల్ కేసు




అశ్వారావుపేట/సత్తుపల్లి- ప్రభాతవార్త

ఈ ఏడాది మే నెలలో ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. మండలంలోని సదాశివునిపాలెం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి. బసివిరెడ్డి అను రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నెంబర్: 366/2022 ద్వారా ఎఫ్ఐఆర్ జారీ చేశారు. ఐపిసి సెక్షన్లు 420, 468, రెడ్‌విత్ 34 లతో తహశీల్దార్‌ని రెండవ ముద్దాయిగా పేర్కొన్నారు.

2వ పేజీలో...

# రౌడీయిజం చేస్తే..

# ఖబడ్దార్



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:

" రౌడీయిజం... కొందరికి ఇప్పుడు ఇదే ట్రెండ్‌లా మారిపోయిందీ... ఏదైనా సెటిల్‌మెంట్‌లు ఉన్నా... ఎలాంటి పని చేయించుకోవాలన్నా... తమకు అనుకూలంగా పనులు కాకపోయినా... అధికారులనుంచి అనుమతులు రాకపోయినా చాలా మంది రియల్టర్లు... రాజకీయ నాయకులు రౌడీయిజాన్ని ఆశ్రయిస్తున్నారు... మరోమాట ఏంటంటే వారే రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నారు..." దీంతో తమకు అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తూ... వీలైతే వారిని హత్య చేస్తూ.. తమపై కేసులు కాకుండా రాజకీయ నాయకుల అండదండలతో దర్జాగా తిరుగుతున్నారు.. సామాన్య ప్రజానీకం ఇబ్బంది పడకుండా... వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు జిల్లా పోలీసులు రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు.. రౌడీయిజం చేస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరిస్తున్నారు. నేరాలను అదుపు చేసేందుకు నూతన ప్రణాళికలు తయారు చేస్తున్నారు. అసలు రౌడీయిజం అనే ఊసే ఉండకుండా చేయాలంటే పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా ఎస్పీ ఆ దిశగా సూచనలుచేశారు.

2 లో..

- నేరాలను అదుపుచేయడంలో పోలీసుల ఉక్కుపాదం
- పదిహేను రోజుల్లో అనుమానితులపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తాం
- అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు
- రాత్రి 10.30 గంటల దాటితే వ్యాపారసంస్థలు బంద్
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు
- మర్డర్ కేసులో జగడం సాయిపై రౌడీషీట్ ఓపెన్
- పీడీయాక్టు నమోదుకు ప్రతిపాదన
- జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు
- డీఎస్పీ వెంకటేశ్వరబాబు





## చనిపోతూ మరికొందరికి ప్రాణం

- బ్రెయిన్ డెడ్ చెందిన వ్యక్తి అవయవాల ధానంతో కొందరికి ఊపిరి
- తల్లిదండ్రులు నిర్ణయానికి హ్యాట్సాఫ్

16వ పేజీలో...

## ఏవోబిలో..

# అలజడి

- మావోయిస్టుల భారీ ఆయుధ సామాగ్రి స్వాధీనం
- ఆంధ్ర, ఒడిస్సా బోర్డర్‌లో ఘటన



2వ పేజీలో...

చర్ల ప్రభాతవార్త:

ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్‌లో మావోయిస్టులు భద్ర పరిచిన భారీ ఆయుధ సామగ్రిని మల్కాజ్ గిరి పోలీసులు బియస్ఎఫ్(బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) జవాన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని జొడాంబో పోలీస్ స్టేషన్ పరిధిలోని కూసుంపేట అటవి ప్రాంతం భారీ ఎత్తున మావోయిస్టులు ఆయుధ సామాగ్రి(డంప్) భద్రపరిచారన్న విశ్వసనీయ



## ఇన్‌ఫార్మర్‌ల సృష్టికర్తలు పోలీసులే

ఇర్పా కనకమ్మ చావులో.. మా ప్రమేయం లేదు : ఆజాద్

# పూర్వపు సత్తుపల్లి తహశీల్దార్‌పై క్రిమినల్ కేసు

(మొదటి పేజీ తరువాయి..)

అన్నపురెడ్డి.సాంబశివారెడ్డి, కార్యాలయంలోని మరో ఉద్యోగి కొప్పుల.చెన్నారావులతో పాటుగా మొత్తం ఐదుగురిని ఇందులో నిందితులు గా చూపించారు. విషయాన్ని స్థూలంగా చెప్పాలంటే.., ఫిర్యాదు దారుడయిన బసివిరెడ్డి కి చెందిన సర్వేనెంబర్:84లోని 1.04ఎకరాల సాగుభూమిని, 07.05.2022 తేదీన సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయం వారు అక్రమ మార్గంలో తన సోదరుడయిన సాంబశివారెడ్డికి బదలాయించారనేది ఆరోపణ. ఈ ఆస్థికి సంబంధించి తనకు పక్కాగా పట్టాదారుపాస్ పుస్తకం ఉన్నదని, సాగులో కూడా తానే ఉన్నానని, కానీ కనీసం తన ప్రమేయం లేకుండానే, తన స్థానంలో ఎవరో నకిలీ వ్యక్తిని "తానుగానే నమ్మించి" నిలువునా మోసానికి పాల్పడ్డారని బసివిరెడ్డి ఆరోపించారు. దీనిపై స్పందించిన పోలీస్ అధికారులు కేసు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.

### అసలు ఇదెలా సాధ్యం ?

నిజానికి పట్టాభూముల విషయంలో ఏదేని మ్యుటేషన్ చేయాల్సిన సందర్భంలో ప్రస్తుత ధరణిలోని లోపభూయిష్ట నిబంధనలు అక్రమాలకు ఆస్కారమిస్తున్నాయి. దీని ఆసరాగా రెవెన్యూ యంత్రాంగం రెచ్చిపోతున్నది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణకు గమనిస్తే..,నాన్ఏజన్సీ లో సాగుభూముల అమ్మకాలు కొనుగోళ్ళ విషయంలో మ్యుటేషన్ చేయాల్సిన సమయంలో..,అమ్మేవారు-కొనేవారూ విధిగా హక్కుల మార్పిడికోసం తహశీల్దార్ ముందర హాజరుకావాలి..,ఫొటో స్కానింగ్ అనివార్యం. అందువల్ల ఈ దశలో పక్కా ఆధారాలు రికార్డవుతాయి. ఐతే కుటుంబ ఆస్థుల పంపకాల (పార్టేషన్స్) ప్రాసెస్‌కోసం రికార్డుహక్కుల సవరణలు లేదా కొత్త మ్యుటేషన్స్ సందర్భంలో..,పట్టాదారు హాజరుకాకున్నా, యాజమాన్య హక్కులు మార్చిపారేయచ్చంటూ..,కొందరు రెవెన్యూ వారే దొడ్డిదారి చూపిస్తున్నారనే ప్రచారం ఉన్నది. తాజా వివాదంలో కూడా ఇలానే చేశారని, పిర్యాదుదారుని తరఫున కొందరు పెద్దమనుషులు ప్రభాతవార్తకు వివరించారు. ఈకేసులో రెండవ నిందితునిగా ఉన్న సదరు తహశీల్దార్ (ఎఫ్ ఐఆర్‌లో ఆయన పేరుని ప్రస్తుతానికి చేర్చనందున మేముకూడా అది ప్రస్తావించడంలేదు) తో శనివారం సాయంత్రం ప్రభాతవార్త వివరణ కోరగా, ఆయన ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ఎవరైతే ఫిర్యాదుదారుడు బసివిరెడ్డి ఉన్నారో..,ఆయనే పట్టాదారు కాబట్టి, అతని పేరున ఉన్న ఆస్తిని మరొకరికి బదలాయించాలంటే, తన వేలిముద్ర వేయందే అసలు మాడ్యులే ఓపెన్ కాదని, కాబట్టి ఇక్కడ ఎలాంటి అక్రమాలకు తావులేదని, పోలీస్ కేసులు పెట్టినంత మాత్రాన తాము తప్పుచేసినట్లు కాదన్నారు. విచారణలో అన్నీ బయటపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేయడం గమనార్హం. దీన్నిబట్టి చూస్తే ఇప్పుడు ఎవరైతే కేసు పెట్టారో (డిఫెక్టో కంప్లయింట్-బసివిరెడ్డి) తనంతట తానుగా తంబ్ వేసినట్లేనని తహశీల్దార్ ధీమాగా చెబుతున్నారు. అదే నిజమైతే ఇంత ధైర్యంగా మళ్ళీ పోలీస్ పిర్యాదు ఎందుకు ఇస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉన్నది. వీరి తరఫున పెద్దమనుషులు కొందరు చెబుతున్నట్లు "పార్టేషన్ మాడ్యూల్" లో పట్టాదారు ప్రమేయం లేకుండానే దొడ్డిదారిన పనికానిచ్చే వీలున్నదా అనేది ఇక్కడ అనుమానంగా ఉన్నది. ఏం జరిగిందనేది పోలీస్ విచారణలో ఎలాగూ తేలుతుంది. ఐతే ఈ సందర్భంగా "ధరణి లోని అనేక లొసుగులను" సాకుగా చూపుతూ కొన్ని రెవెన్యూ కార్యాలయాల్లో రాజ్యాంగ నిబంధనలకు కూడా పెట్రోల్‌పోసి నిప్పు పెట్టిన అనేక ఆధారాలు ప్రభాతవార్త వద్ద పక్కాగా ఉన్నాయి. ఇది ఖమ్మం కావచ్చు..,భద్రాద్రికొత్తగూడెం జిల్లా కావచ్చు. ఏదీ దాగదు. అన్నీ త్వరలో ప్రజలముందుకు వస్తాయి. ఏజన్సీ తో సహా కనీస భయభక్తులు కూడా లేకుండా యంత్రాంగం బరితెగిస్తున్నది. 1/70 చట్టసవరణ అమలులో ఉన్న ప్రాంతాల్లో 12.02.1970 తరువాత ఏజన్సీ లోని గిరిజనేతరులు తమ భూములపై క్రయవిక్రయాలు చేయకూడదని రోజూ చెప్పుకుంటున్నదే. పదేపదే ప్రస్తావిస్తే ఈ అంశం విసుగుకూడా తెప్పిస్తుంది. కేవలం క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3 ల్లోని క్యాటగిరి వారికి మాత్రమే వారసత్వ మార్పిడులు ఆమోదించాలి. కానీ ఈ షెడ్యూల్ ఏరియాలో సయితం "పట్టాదారు మాడ్యుల్" ఓపెన్‌చేసి అడ్డగోలుగా దగాకోర్ వారసత్వాలను కానిచేస్తున్నారు. ఈఏడాది మార్చినెలలో సాగిన అక్రమ కొనుగోళ్ళను కూడా ఆమోదించి, ఏకంగా కొనుగోలు దారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేసేశారు. వారికి దర్జాగా రైతుబంధు కూడా వచ్చేస్తున్నది. ఇదెక్కడి న్యాయమని రెవెన్యూని ఎవరైనా నిలదీస్తే "భలేవారే..,మాకేం తెలుసండీ, కొన్నవాళ్ళు-అమ్మినవాళ్ళు, వారసులమని వారంతట వారే చెప్పారు, పోర్టల్ అంగీకరించింది మేమేం చేయగలం" అంటూ నిర్భయంగా తప్పుకుంటున్నారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే ఈప్రక్రియలో ఎవరైనా బాధితులయితే క్రిమినల్ కేసులు పెట్టుకోమని కూడా సలహా ఇస్తున్నారు. అంతే తప్ప..,దొంగ వారసత్వాలను పరిశీలించే నైతిక బాధ్యత మాత్రం మాదికాదని రెవెన్యూ చెప్పేస్తున్నది. ఇందుకు ఇదే ఏడాది జూలైలో కారేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఒక మ్యుటేషనే ఉదాహరణ. ధరణిలోని లొసుగులను అడ్డుపెట్టుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు పొందారంటూ స్వయంగా అదే నెలలో తహశీల్దార్ కోటా.రవికుమార్ పోలీస్ పిర్యాదు చేయడం చర్చనీయాంశం. తాజా రెవెన్యూ విధానాల ప్రకారం ఏదేని మోసాలు జరిగితే, అందుకు కొన్నవారు లేదా అమ్మినవారు మాత్రమే బాధ్యులని, రెవెన్యూకి ఎట్టి సంబంధం లేదని కూడా ఈ సందర్భంగా తహశీల్దార్ స్పష్టం చేశారు. మరి ఈ పరిస్థితుల్లో బసివిరెడ్డి పోలీస్ కేసులో తహశీల్దార్ పాత్ర అనేది సాంకేతికంగా నిలబడుతుందో లేదోకూడా అనుమానమే. ఇంకా ముఖ్యవిషయం ఏమంటే ఇలాంటి ఏదేని అక్రమాలపై సాక్షాత్తూ జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదుచేసినా, పట్టించుకోకపోగా "మీరు లోకాయుక్తలో" ఫిర్యాదు చేయమంటున్నారని, త్వరలో ఆ ముచ్చటకూడా తీరుస్తామని సత్తుపల్లిలోని ఒక ప్రముఖ స్వఛ్ఛందసంస్థ అధిపతి శ్రీనివాస్ ప్రభాతవార్తకు చెప్పారు.

# రౌడీయిజం చేస్తే ఖబడ్దార్...

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంకు ఆస్పత్రులకు, ఇతర అవసరాలకు వచ్చే వారిని కాకుండా... ఊరికే మోటర్ సైకిల్ వేసుకొని నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు చెప్పారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తాం. నేరాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం. ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100కి సమాచారం అందించాలి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాక్షన్ తీసుకుంటాం. కొత్తగూడెం ప్రజలు సహకరించాలి. వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించాలని మున్సిపల్ పరిధిలోని సీఐలకు ఎస్పీ ఆదేశించారు. వారికున్న సమస్యలను తెలుసుకోవాలి. ప్రజలు ఎక్కువగా ఏ సమస్యతో బాధపడుతున్నారో ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. వచ్చే 15 రోజుల్లో పోలీసుల తరపున పెట్రోలింగ్ పెంచడం, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. వీలైనంత వరకు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. గంజాయి సేవించడం, మద్యానికి బానిసలు కావొద్దు. ఇది దుర్ఘటన. ఒకరు చనిపోతే మరొకరు జైలుకు వెళ్తున్నారు. హత్యానేరం సీసీ కెమేరాల్లో కూడా రికార్డు అయింది. షాపుల యజమానులు, అపార్ట్‌మెంట్‌లలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలి. కమాండ్ కంట్రోల్‌కు ఈ సీసీ కెమేరాలను అటాచ్ చేశారు. పండుగ సందర్భాలు, ఎన్నికల సమయాలతో పాటు ఇతర సమయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. నేరాలను అదుపు చేయడానికి కొంతవరకు దోహదపడతాయి. బిలీవింగ్ పోలీసింగ్‌ను పెంచాం. పోలీసులు ఎక్కువ పెట్రోలింగ్ చేస్తే నేరాల సంఖ్య కూడా తగ్గుతుంది. 10.30 గంటలు దాటిన తరువాత ఎలాంటి వ్యాపారాలు చేయవద్దు. రాత్రి 10.30 గంటలకల్లా వ్యాపారాలు ముగించుకోవాలి. అనవసరంగా రోడ్లపై తిరిగితే చర్యలు తప్పవు. డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి, మట్కా అన్నింటిపై కఠిన నిబంధనలు విధించాలి.అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు. ఏడాది కాలంగా రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేయడం వల్ల చాలా వరకు చోరీలు తగ్గుముఖం పట్టాయి. ఫోటోలు పెట్టిన వారందరిపై చర్యలు తీసుకోవాలని త్రీటౌన్ ఎస్‌హెచ్‌వోను ఆదేశించాం. అసలు వారి నేరచరిత్ర ఎలా ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల్లో భౌతిక దాడులకు పాల్పడిన వారి వివరాలు సేకరించి ఎవరైతే అనుమానితులు ఉంటారో వారందరిపై రౌడీషిట్ ఓపెన్ చేసి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇలాంటి వారికి భయపడాల్సిన అవసరం లేదు. వీరిని కంట్రోల్ చేయాలంటే పోలీసులకు ప్రజల సహకారం తప్పక ఉండాలి. ఎవరిపైనా అనుమానం ఉంటే వెంటనే తమకు తెలియజేయాలి. ఒక టీమ్‌ను ఏర్పాటు చేశాం. వారి నేర చరిత్రను కూడా బయటికి తీస్తాం.

**- మర్డర్ కేసులో జగడం సాయిపై రౌడీషీట్ ఓపెన్...**

దీపావళి పండుగ నాడు జరిగిన మర్డర్ కేసులో ముద్దాయి పల్లం సాయికుమార్ అలియాస్ జగడం సాయికుమార్‌పై రౌడీషీట్ ఓపెన్ చేశామని, పీడీయాక్టుకు ప్రతిపాదించినట్లు డీఎస్పీ వెంకటేశ్వరబాబు చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పాతకొత్తగూడెం గాజులరాజం బస్తీకి చెందిన జగడం సాయికుమార్ కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు అయిన బడికెల సందీప్‌కుమార్ (21)ని ఈ నెల 24వ తేదీ రాత్రి 7.50 గంటల సమయంలో గణేష్ టెంపుల్ ఏరియా ఆర్‌కే సూపర్‌మార్కెట్ వద్దకు ఇద్దరు బాగా మద్యం సేవించి వచ్చి పక్కన ఉన్న రాకేష్ పాన్‌షాప్‌లో సందీప్‌కుమార్ ఒక సిగరేట్ ప్యాకెట్‌ని కొని డబ్బులు ఇవ్వకుండా అతనితో గొడవ పడుతుండగా జగడం సాయి మృతుడు సందీప్‌ను ఎందుకు పాన్‌షాప్ అతనితో గొడవ, డబ్బులు ఇవ్వమన్నందుకు ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగి ఇద్దరు కలిసి కొట్టుకొనగా, దానిలో జగడం సాయికుమార్, సందీప్‌కుమార్‌ను చేతులతో కొట్టి కిందపడవేసి పక్కనే ఉన్న సిమెంట్ ఇటుకతో తలపై విచక్షణా రహితంగా కొట్టగా తల పగిలి బాగా రక్త గాయం అయింది. జగడం సాయి అక్కడి నుంచి పారిపోయినాడు. రక్తపు మడుగులో పడి ఉన్న సందీప్‌కుమార్‌ను స్థానికులు కొత్తగూడెం గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 9 గంటలకు మరణించాడు. ఈ కేసులో ముద్దాయి అయిన జగడం సాయి పరారీలో ఉన్నాడు. శనివారం నాడు జగడం సాయి పాత కొత్తగూడెంలో గల తన యొక్క ఇంటిలో ఉన్నాడు అని తమకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లగా తమనరు చూసి పారిపోతుండగా వెంబడించి అతని ఇంటి ముందు పట్టుకొని విచారించగా తన తప్పును అంగీకరించాడు. పంచులను పిలిపించి వారి సమక్షంలో నేరము ఒప్పుకోలు, స్వాధీన పంచనామా నిర్వహించగా, నేరం జరిగినప్పుడు సందీప్ (మృతుడు) రక్తపు మరకలు తన యొక్క షర్ట్, ప్యాంట్‌పై పడగ వాటిని తన ఇంటినందు వెనుక చెట్ల మధ్యన దాచి ఉంచినానని చెప్పగా పంచుల సమక్షంలో వాటిని సీజ్ చేసి, అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపబడుతుంది. ఈ కేసులో ముద్దాయి అయిన పల్లం సాయికుమార్ అలియాస్ జగడం సాయికుమార్ 2018 నుంచి పలు కొట్లాట కేసులలో ప్రమేయం ఉందని, ఇతనిపై కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో 6 కేసులు, లక్ష్మీదేవిపల్లి స్టేషన్‌లో 2 కేసులు, ఖమ్మం వన్‌టౌన్‌లో ఒక గంజాయి కేసులతో కలిసి మొత్తం 10 కేసులలో ఇతను ప్రమేయం ఉందని, ఇతనిపై రౌడీషిట్ కూడా ఓపెన్ చేయబడుతుందని చెప్పారు.

**- ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అపోహలు విడనాడాలి...**

ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది నేరస్తులతో పోలీసులు ఫ్రెండ్లీగా ఉంటారనేది అపోహ. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఎవరైతే చట్టప్రకారం... నిజమైన బాధితులు ఉంటారో అలాంటి వారితో మర్యాదపూర్వకమైన ప్రవర్తన కలిగి ఉండటం అనేది ఫ్రెండ్లీ పోలీసింగ్ అవుతుంది. నేరస్తుల పట్ల ఇది ఎప్పటికీ వర్తించలేదు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు వద్దు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతాం. అలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ఈ విషయాన్ని అందరూ ఎస్‌హెచ్‌వోలకు తెలియజేశారు. కొత్తగూడెం పరిధిలో ఉన్న రౌడీషిటర్లపై కఠినమైన చర్యలు ఉంటాయి. వారిపై పీడీయాక్టులు కూడా నమోదు చేస్తాం. డయల్ 100 లేదా, సంబంధిత ఎస్సై, సీఐలకు సమాచారం తెలియజేస్తే సదరు వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం.

**- ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు: ఎస్పీ**

సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా రాత్రి వేళల్లో మద్యం సేవించి రోడ్లపై తిరిగే ఆకతాయిలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా స్పెసల్ టాస్క్‌ఫోర్స్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. మద్యం సేవించి ఇష్టారాజ్యంగా, నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ సాధారణ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా ఎవరైనా పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి, అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ తరచూ వివాదాలకు కారణమయ్యే ఆకతాయి గ్యాంగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వివరించారు. ఆకతాయిల వల్ల జిల్లాల్లో ఏ ఒక్క సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**- నింధితులకు త్వరితగతిన శిక్షఫడేలా కృషి చేయాలి: డీజీపీ**

నింధితులకు త్వరితగతిన శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. తాజాగా జిల్లాలో జరిగిన హత్య సంఘటనపై ఆయన ప్రత్యేకంగా అన్ని జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ అధికారులు నిష్పక్షపాత నేర పరిశోధన, కేసుల దర్యాప్తు, సమగ్ర విచారణ, నింధితుల అరెస్టు, చార్జిషీట్ సమర్పించే వరకు ఖచ్చితమైన ప్రమాణాలు పాటిస్తూ బాధితులకు భరోసా కల్పించడం ద్వారా ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. నిరంతరం నిఘా, షీటీమ్స్ సహాయంతో మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలను అదుపు చేయగలుగుతున్నామన్నారు. నమోదయ్యే ప్రతీ కేసులో సమగ్ర విచారణ చేపట్టి సాక్ష్యాలను సకాలంలో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి నింధితులకు శిక్షపడేలా క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని సూచించారు.

# ఏవోబిలో అలజడి

సమాచారం మేరకు భద్రతా బలగాలు అడవిని జల్లెడ పట్టారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున తుపాకులు, డిటోనేటర్లు, సుమారు 100 జిలెటిన్ స్టిక్స్, కెమెరా, ఫ్లాష్, ప్రింటర్, ల్యాప్‌టాప్, బ్యాటరీ, ఎలక్ట్రిక్ వైర్, కార్టెక్స్, వైర్ గ్యాస్, గన్, రెడ్ క్లాత్ ఇలా మావోయిస్టులు ఉపయోగించే ఆయుధ సామగ్రి లభ్యమయ్యాయని మల్కాజ్ గిరి పోలీసులు శనివారం పత్రికా విలేకర్ల సమావేశంలో ప్రవేశ పెట్టారు. కూబింగ్ కోసం అడవిలోకి వచ్చే పోలీసులనే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు దాడులు నిర్వహించేందుకు పక్కా పథకం ప్రకారమే ఆయుధాలను సిద్ధం చేసుకున్నారని అన్నారు. మావోయిస్టులు చేసే పలు సంఘటనల వలన అమాయక ప్రజలు బలవుతున్నారని ఆంధ్ర, ఒడిస్సా బోర్డర్‌లో మావోయిస్టుల డంప్ లభ్యం అవ్వడంతో అప్రమత్తం అయిన పోలీస్ యంత్రాంగం అడవిలో కూంబింగ్‌ను ముమ్మరం చేసినట్లు మల్కాజ్‌గిరి యస్‌పి తెలిపారు.

# ఇన్‌ఫార్మర్‌ల సృష్టికర్తలు పోలీసులే

**చర్ల, ప్రభాతవార్త :**

ఇన్‌ఫార్మర్‌ల సృష్టికర్తలే (పోలీసులు) ఇర్పా కనకమ్మ చావుకు బాధ్యత వహించాలని, మావోయిస్టులపై, నాయకత్వంపై పోలీసులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా , అల్లూరిసీతారామరాజు డివిజన్ (బీకే -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు అవార్డులు, రివార్డుల కోసం అమాయకులను నక్సలైట్‌ల ముద్ర వేసి బూటకపు ఎన్‌కౌంటర్‌లు చేసి కిరాతకంగా చంపే పోలీసులు వేదాలు వల్లిస్తున్నారని విమర్శించారు. వీళ్ళ ప్రమోషన్‌ల కోసం చంపిన వాళ్ళకు కుటుంబాలు లేవా ..? వాళ్ళు పేదలు కాదా .? ఇప్పటికి ఎందరో అమాయకులైన ఆదివాసీలు , నిరుపేదలు, మా పార్టీతో ఎలాంటి సంబంధాలు లేకుండా ఏళ్ళతరబడి అక్రమంగా జైళ్ళో మగ్గుతున్నారని అన్నారు. వాళ్ళంతా మావోయస్టు ప్రభావిత ప్రాంతాలలో నివాసం ఉండడమే దీనికి కారణమా ...? ఇదే వారు చేసిన పెద్ద నేరమా .? అని ప్రశ్నించారు. ఇటీవల కుర్ణపల్లికి చెందిన ఇర్పా రామారావును పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నందున పార్టీ శిక్షించిందని, దీనికి పెడద్దాలు తీస్తూ మావోయిస్టు పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం పోలీసులు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇదే క్రమంలో పార్టీ నాయకత్వంపై నమ్మసఖ్యం కాని ఆరోపణలు, కేసులు బనాయిస్తూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, పార్టీ నుండి ప్రజలను వేరు చేసి నాయకత్వంపై నిందలు మోపితే ప్రజలు నమ్ముతారని ఆశపడుతున్నారు. బానిసకు ఒక బానిస అయిన పోలీసులు ఎవరి కోసం పనిచేస్తున్నారో మావోయిస్టు పార్టీ ఎవరి కోసం పనిచేస్తుందో తెలుసుకోలేని అంతా అమాయకులు కారు ప్రజలు అని, నిత్యం ప్రజలను వేధింపులకు గురి చేస్తూ డబ్బు, అధికారం, ఉన్నవాడి చేతిలో కీలు బొమ్మలుగా పనిచేసే మీరు పార్టీ నాయకత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇర్పా కనకమ్మ చావును మావోయిస్టు పార్టీకి ఆపాదిస్తున్నారని, దీనికి ముమ్మటికి పోలీసులు బాధ్యత వహించాలని, పార్టీకి ద్రోహం చేసే వాడిని క్షేమించేది లేదని, కనకమ్మ చావుతో పాటు ఇన్‌ఫార్మర్‌ల చావులన్నింటికి పోలీసులదే అని, మావోయిస్టు పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, పార్టీపై నాయకత్వంపై పోలీసులు చేస్తున్న ఆరోపణలను ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# 189లో ఇంకెంత మంది బాధితులు ఉన్నారో?

## -ఒక ప్లాటును నలుగురికి అమ్మిన వైనం-ఆత్మహత్యే శరణ్యమంటున్న బాధితులు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 189లో ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి ఒకరికి అమ్మిన ప్లాటును పదే పదే వేరే వాళ్లకు అమ్ముతూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్న కబ్జాకారులు బాధితులను ఇబ్బంది పెడుతున్నారు. తెలిసి తెలియక కొనుగోలు చేసిన బాధితులు పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు 189 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని బై నెంబర్ వేసి పట్టాలు ఇవ్వడం వల్ల ఆభూమిని విక్రయించిన బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రుతండాలో గతంలో పనిచేసిన చర్చి ఫాస్టర్



కుమ్మరి దాసు సతీమణి కుమ్మరి సుజాత 189/1 సర్వే నెంబర్‌లో 89 గజాల భూమి మాజీ ఎంపిటిసి ప్రభావతి కత్రోజు వెంకటాచారి నాగేశ్వరరావు దగ్గర సుమారు రెండు లక్షల 50వేల రూపాయలు పెట్టి భూమిని కొనుగోలు చేయగా అట్టి భూమిని కొనుగోలు చేసిన భూమి శాఖమూడి మోహన్‌రావు పేరుమీద అగ్రిమెంట్ కాగితం ఇవ్వడం జరిగింది. మోహన్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ భూమిని కొనుగోలు చేసిన వారి దగ్గరికి వెళ్లి అడగగా పట్టించుకోకుండా ఏం చేసుకుంటావో చేసుకో అని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రూపాయి రూపాయి కూడపెట్టి కొనుగోలు చేసిన బూమి దక్కదేమో అని బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మా కూతురు పెళ్లికి ఉపయోగపడుతుందని కొనుగోలు చేసిన ఇండ్ల ప్లాట్ స్థలం ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇలాంటివి ఎన్నో 189 సర్వే నెంబర్లో జరిగాయి. ఎంతో మంది ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# కల్తీ జోరు.. మద్యం బాబుల బేజారు.!

### బెల్టులకు అనుమతులు ఉంటాయా.!?

**అశ్వారావుపేట టౌన్/రూరల్, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఉన్న మద్యం విక్రయాలు ఒకెత్తు అయితే అశ్వారావుపేట మండలంలో విక్రయాల వ్యవస్థ మరో ఎత్తు. అక్షరాల ఆరువందల గొలుసు కొట్లు అంటూ ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై విభిన్న అంశాలు శనివారం తెరపైకి వచ్చాయి. కథనాన్ని చూసిన కొందరు వ్యాపారస్థులు మరికొందరు బెల్టు దుకాణ దారులు తమకు అనుమతులు ఉన్నాయని చెప్పుకోవడం గురువారం ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన సమాధానానికి ముక్కున వేలేసుకునే పరిస్థితి ఇక్కడ నెలకొందని చెప్పక తప్పదు. అనుమతులు ఉన్న మద్యం దుకాణాల వద్ద నుండి వారి ద్వారా బెల్టుషాపులకు తరలిస్తున్న మద్యాన్ని సంబంధిత బెల్టుషాపుల నిర్వాహకులు కల్తీ చేస్తున్నారన్న విమర్శలు కూడా బయటకు వస్తున్నాయి. అయితే అసలు ఈ కల్తీ మద్యం దుకాణాల వద్ద జరుగుతుందా లేదా బెల్టు షాపుల వద్ద జరుగుతుందా అన్న రహస్యాన్ని కూడా నిగ్గు తేల్చాల్సి ఉంది. డిమాండ్‌లు ఉన్న బ్రాండ్‌లను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి కల్తీ చేసేందుకు వీలున్న సరుకును మాత్రం బెల్టుషాపులకు





విక్రయిస్తున్నారని అదికూడా అప్పుల రూపంలో సరుకును అందజేస్తున్నారని కూడా విమర్శలు లేకపోలేదు. ఎంపిక చేయబడిన కొన్ని దుకాణాల వద్ద సిండికేట్ వ్యాపారస్థుల ద్వారానే ఆ రహస్య స్థావరాల్లో కల్తీ మద్యాన్ని నింపి బెల్టు దుకాణాలకు నేరుగా చేరవేస్తున్నారన్న సమాచారం కూడా లేకపోలేదు. ఇదిలా ఉంటే ఎంఆర్‌పి ధరలకు సరుకును దుకాణాల్లో అమ్మాల్సి ఉండగా అందుకు విభిన్నంగా డిమాండ్‌ను ఆసరాగా చేసుకొని ఇష్టారీతిన రేట్లు చెబుతున్నారంటూ షాపుల వద్ద, వ్యాపారస్థుల వెన్నుదన్నులతో ఎలాంటి రైడింగ్‌లు ఉండవని ధైర్యం చెప్పడంతో ఒకవేళ రైడింగ్‌లు ఉన్న ఒకరోజు ముందే చెబుతామని హామీలు ఇస్తున్న నేపథ్యంలో బెల్టు దుకాణాల్లో నకిలీ మద్యం ఏరులై పారడమే కాకుండా ధరల వ్యాత్యాసంతో కూడా దారుణంగా దోచుకుంటున్నారు.

***ఆ కేసుల సంగతి ఏమైనట్లు.?***

గతంలో ఈ మద్యం వ్యాపారాల వ్యవస్థ సిండికేట్‌గా మారినప్పటికి మండలంలోని మూడు దుకాణాల్లో మద్యం చోరీకి గురికాబడింది. అందులో ఒకటి ఊట్లపల్లి దుకాణం కాగా మరో రెండు సార్లు అశ్వారావుపేట-ఊట్లపల్లి మార్గమధ్యలో ఉన్న దుకాణంలో రెండు సార్లు మద్యం చోరీ కాబడింది. సదరు దుకాణదారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు కాని అక్కడ దొంగిలించబడిన మద్యం రికవరీ, దొంగిలించిన వారిపై కేసులు పెట్టక పోవడం వెనుక ఆంతర్యం అంతుచిక్కడం లేదని ఈ వ్యవస్థతో సంబంధం ఉన్న రెండు కీలక శాఖల అధికారులే బహిర్గతంగా చెప్పుకోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం. ఈ విషయం బయటకు పొక్కితే ఇంటిదొంగలే దొరికి పోతారని తెలిసి తేలుకుట్టిన దొంగల్లా కిమ్మకున్నారని చెవులు కొరుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం పట్టణ సమీపంలో చోటు చేసుకుంది. స్థానిక వ్యవసాయ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నడిపింటి జగన్ పట్టణంలో పనిచూసుకొని తిరిగి కళాశాలకు ద్విచక్రవాహనంపై వస్తుండగా సత్తుపల్లి నుండి అశ్వారావుపేట వస్తున్న కారు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో జగన్‌కు తీవ్ర గాయాలు కాగా చిట్టితల్లిఅంబులెన్స్ ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రతలించారు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నాగుల చవితి పూజల్లో కొత్వాల దంపతులు



**పాల్వంచ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:** కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా శనివారం పాత పాల్వంచ గడియకట్టలోని షిరిడీసాయిబాబా దేవాలయం ప్రాంగనంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయంలో నాగుల చవితి పూజలు జరిగాయి. వందలాది మంది మహిళలు, భక్తులు నాగపూజ చేసిపుట్టలో పాలు పోశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు, వెలివెంటి సుబ్రహ్మణ్యం, పాశం నాసరయ్య, చావా వెంకటేశ్వరరావు, పెద్దింటి రాంబాబు, వంగా రమేష్, రాము, సతీష్, కట్టా నరసింహారావులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** కోట్లు విలువైన పంటలను విధ్వంసం చేస్తున్న కోతుల పున:ఉత్పత్తి నియంత్రణ చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. అడవి మద్దులపల్లి గ్రామంలో కోతులను నియంత్రించి పంటలను రక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రదర్శన నిర్వహించి పంచాయితీ సర్పంచ్ పులసం జయమ్మకి వినతిపత్రంను అందజేశారు. అనంతరంరాంబాబు మాట్లాడుతూ వేలాది పెట్టుబడితో రైతులు పంటలు పండిస్తే నిమిషాల వ్యవధిలో కోతులు పంటలను నాశనం చేస్తున్నాయన్నారు..ప్రతి రోజు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కోతుల భారీ నుంచి పంటలను కాపాడేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో వ్యవసాయం చేయడం కష్టం అవుతుందన్నారు. పత్తి పంట కాపు దశ నుంచి 3నెలల అదనంగా ఖర్చు రూ.30వేలు పంట కాపాల వ్యక్తికి చెల్లించడం జరుగుతుందని, రైతులు ఇంటికి 2 కుక్కలను పెంచాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. దుగ్గి కృష్ణ, గుగులోతు గబ్రునాయక్, అంబటి శ్రీనివాస్‌రెడ్డి, సకినాల శ్రీనివాస్, అడపా ఉపేందర్, గుండా వెంకటరెడ్డి, కోటేరు నర్సింహారెడ్డి, రామనాథం, పులసం శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకటప్పరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** నాగుల చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శివాలయం ప్రాంగణంతోపాటు గోపాలపురంలో పుట్టలలో మహిళలు పాలు పోసి నాగదేవతకు మొక్కలు చెల్లించుకున్నారు. నిత్యం వ్యవసాయ తదితర పనులలో తమకు ఏలాంటి నాగదోషం కలగకుండా తమ కుటుంబాలను చల్లగా చూడాలంటూ వేడుకొన్నారు. చిన్నారులకు చెవులు కుట్టించారు. తలనీలాలు సమర్పించారు. అనంతరం శివునికి అభిషేకం నిర్వహించారు.

## ఆర్ఐ వాహనాన్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం తెల్దార్‌పల్లిలో శనివారం కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం వెళ్లి వస్తున్న ఆర్ఐ కళ్యాణి వాహనాన్ని కోదాడ క్రాస్ రోడ్డు సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుకనుండి ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరించారు. ఆర్ఐ కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**DHANVANTHARI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**
(Approved by PCI New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
SUJATHANAGAR, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM-DIST – 507120
Phone no. 8074399242, 9291685555

**ADMISSION NOTIFICATION FOR 'B' CATEGORY SEATS** **LAST DATE 05-11-2022**

| Course | Intake | Category 'B' (30%) Seats |
|---|---|---|
| B.Pharmacy | 100 | 30 |
| M.Pharmacy ( Pharmaceutical Analysis) | 15 | 4 |
| M.Pharmacy ( Pharmaceutics) | 15 | 4 |

Eligible candidates can attend with original certificates on 05-11-2022 at college office "Dhanvanthari Institute of Pharmaceutical Sciences". Admission will be made as per the guidelines of Telangana State Govt.

Sd/- Secretary & Correspondent




# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**-గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలపై టిపిటిఎఫ్ ధర్నా**

భద్రాచలం,ప్రభాతవార్త ::

తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐటిడిఏ కార్యాలయం ముందు శనివారం టిపీటీఎఫ్ నాయకులు ర్యాలీ చేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ధర్నా శిభిరానికి జిల్లా అధ్యక్షులు బి.రాజు అధ్యక్షత వహించగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి ధర్నా శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీ.నాగిరెడ్డి మాట్లాడుతూ .. ఉపాధ్యాయులకు అదనపు విధులను కేటాయించడం వలన కరోనా వ్యాప్తి జరిగి రెండు సంవత్సరాలు ప్రత్యక్ష తరగతులు లేకుండానే ప్రమోటు అయిన విద్యార్థి స్థాయిని అంచనా వేసి బోధించే స్థితి అధికారులు కల్పించడం లేదన్నారు. ఆర్ధికంగా భారం లేనటువంటి బదిలీలు, పదోన్నతులు కూడా




ప్రభుత్వం చేయడం లేదన్నారు. హస్టళ్ళను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి కొత్త పోస్టులను మంజూరు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అంతకు ముందుకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక డిప్యూటీ వార్డెన్‌ను నియమించాలని, సిఆర్‌టీలకు డైలీవేజ్ వర్కర్లకు ప్రతి నెల జీతాలు చెల్లించాలని తొలగించబడిన సిఆర్‌టీలను విడుదలలోని తీసుకోవాలని పదోన్నతులు, బదిలీల షెడ్యూలు విడుదల చేయాలని, కొత్త పోస్టులు మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు కేటాయించిన అదనపు విధులకు తొలగించాలని టిఆర్‌టీ నిర్వహిచాంచాలని తదితరు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వమించారు. అనవరపు డిప్యూటేషన్‌లను సమీక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జీ.హరిలాల్ పోరాటాల ద్వారానే మన సమస్యలను సాధించుకోగలమని, గత రాయితీల సౌకర్యాలు కూడా పోరాటాలు ఆ్వరా సాధించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జే.రాంబాబు, టి.సత్తిబాబు, కార్యదర్శులు డి.ఉమాదేవీ, జీ.కిషన్, జీ.భాగ్యారావు, ఎస్.క్రిష్ణబాబు, ఏ.రాంచంద్, బి.బాలు, రాష్ట్ర కౌన్సిలర్స్ బి.ప్రసాద్‌రావు, కే.మాధవరెడ్డి, జిల్లా నాయకులు కే.వెంకటేశ్వరరావు, రాష్ట్ర మాజీ కార్యదర్శులు మునిగడప రామాచారి, ఎస్.పూర్ణచందర్‌రావు, మండల నాయకులు డీ.ఈశ్వర్, పీ.కాంతారావు, సీ.హెచ్. శ్రీనివాసరావు, బీ.ప్రేమ్‌సింగ్, ఎస్.వెంకటేశ్వర్ల, బి.రవి, ఏ.భాస్కర్, కే.పొట్టయ్య, కే.జోగారావు, టి.ముత్తయ్య, ఎల్.కిషన్, వెంకటరమణ, సంపత్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సారపాక ఐటీసీ ఎంప్లాయిస్ కాలనీ కళ్యాణి కమ్యూనిటీ హాల్లో మహిళలకు రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత్ రేడియేషన్ ఒంకాలోజిస్ట్ హైదరాబాద్, మాట్లాడుతూ.. మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 150 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టీయస్ భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి, మెడికల్ ఆఫీసర్ ఐటీసీ టీ.విజయ్‌కుమార్, డాక్టర్ ఐటీసీ మెడికల్ ఆఫీసర్ టీ.నిఖిల్, ఐటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృతాసింధు, బియంయస్ అధ్యక్షులు సునీత మోహంతి, కథర్ బాషా పాల్గొన్నారు.

## బిజెపి పాలనలో మహిళలలపై పెరుగుతున్న దాడులు : ఐద్వా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:




ఉత్తరప్రదేశ్‌లో 13 ఏళ్ల మైనార్టీ బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యు.జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ భేటీ పడావో-బేటి బచావో కేవలం నినాదంగా మాత్రమే మిగిలిందని మండిపడ్డారు. హైదరాబాదులోని ఎల్‌కేజీ బాలికపై, ఉత్తరప్రదేశ్‌లో 13 ఏళ్ల బాలికపై అత్యాచారాలు జరగటం దారుణమని అత్యాచారం చేసిన దుండగులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు యన్.లీలావతి, పట్టణ నాయకులు జీవనజ్యోతి, సిహెచ్ రమణ, గుండుజు రాధా, ధనలక్ష్మి, జయ, సుశీల, చోటిమా, రమణ, జీ.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవాలి

**-న్యాయమూర్తి ఎం.నీలిమ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు, న్యాయమూర్తి ఎం.నీలిమ భద్రాచలం డివిజన్‌లోని చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్, భద్రాచలం కోర్టు కానిస్టేబుల్స్, ఫారెస్ట్, ఫుడ్ అధికారులతో కో.ఆర్డినేషన్ సదస్సును కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసారు. రాబోయే నేషనల్ లోక్ అదాలత్ నందు పెండింగ్‌లో ఉన్న కేసులు, చాలా ఏళ్ల తరబడి నడుస్తున్న కేసులు, పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవాలని ఆఫీసర్స్‌కి సూచించారు. దీనివలన ప్రజలకు ఆర్ధికంగా, సమయం కలిసొస్తుందని జడ్జి ప్రసంగించారు. ఈ నెల 31 నుండి వచ్చే నెల 13 వరకు ఎన్ఎల్ఏ(నేషనల్ లీగల్ సర్వీసెస్ అధారిటీ) వారు ప్రవేశపెట్టిన ఎంపోవార్మెంట్ ఆఫ్ సిటిజన్స్, హాక్ హమారా అనే అంశాల ద్వారా ప్రజలు అవగాహనా పెంచేలా సదస్సులు ప్రతి మండలాల్లో ఏర్పాటు చేసేందుకు పోలీస్ సహకారం అందించాలని కోరారు.

## 1న సెమినార్‌ను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణం ఫుట్‌పాత్, పానీపూరి, తోపుడు బండ్లు కార్మికుల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎమ్.బీ. నర్సారెడ్డి మాట్లాడుతూ.. పానీపూరి, ఫుట్‌పాత్ టిఫిన్ బండ్లు కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, చిరు వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ సౌకర్యాలు కల్పించాలని, కరోనా కాలంలో, ఇతర తుఫాను వరదల సందర్భంగా ఫుట్‌పాత్ వ్యాపారాలు నడవక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇటువంటి వారికి కనీసం ఇంటి అద్దెలు కట్టుకోవడం కూడా భారంగా మారిందని, ఈ కుటుంబాలకు అండగా ప్రభుత్వం చిరు వ్యాపారాలు చేసుకోవడం కోసం వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఫుట్‌పాత్ వ్యాపారులకు ఎప్పుడూ సమస్య వచ్చినా అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్మికులకు అంగడా ఉండే సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 16, 17 భద్రాచలంలో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 1వ తేదీన ప్రభుత్వ విధానాలు ఉద్యోగులు, కార్మికులుపై ప్రభావం అనే అంశంపైన సెమినర్ జరుగుతుందని ఈ సెమినార్ ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎస్.వీరయ్య హాజరవుతున్నారని కావున కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, సిఐటియు పట్టణ నాయకులు ఎన్.నాగరాజు, జి.లక్ష్మీకాంత్, పానీపూరి తోపుడుబండ్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు

**-పలు గ్రామాలకు పుట్టలకు పూజలు నిర్వహించిన భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నాగులచవితి పర్వదినాన్ని దుమ్ముగూడెం మండలంలో శనివారం అనేక గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగుల చవితి నాడు పుట్టల వద్దకు వెళ్ళి పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తే తద్వారా సర్పదోషాలు తొలుగుతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. అత్యంత నియమాలతో ఉదయాన్నే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబసభ్యులతో కలిసి సమీపంలో ఉన్న పుట్టల వద్దకు వెళ్ళి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తమ కుటుంబసభ్యుల పేర్లను ఉచ్చరిస్తూ పుట్టలో పాలు పోశారు. నాగులచవితి రోజున అనేకమంది భక్తులు ఉపవాస దీక్షను కూడా చేపడతారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-జడ్పిటిసి శ్రీలత**

సారపాక ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో 5వ రోజు అనునిత్యం ప్రజల కొరకు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శనివారం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంపు, సాయిబాబా గుడి ఏరియాలలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత విస్తృతంగా పర్యటించారు. ఉదయం 6 గంటల నుంచి కాలనీలో పలువురు వృద్ధులు, మహిళలు, యువకులను అప్యా యంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కాలినడక నడుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుకున్నారు. పలు రకాల సమస్యలు వారి



దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వవిఫ్ రేగా కాంతారావు ముందుకు వెళ్తున్నారన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయల నిధులను ప్రత్యేకంగా కేటాయించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతిఏసోబు, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోములక్ష్మీచైతన్యరెడ్డి తదితర విభాగాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత లక్ష్యంగా రాహుల్ జోడో యాత్ర: నందిని



మధిర, అక్టోబర్ 29, ప్రభాతవార్త :
దేశ సమైక్యతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర కొనసాగిసునతన్నారని సీఎల్పీ నేత ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం విభజించు. పాలించునే సిద్ధాంతాన్ని అమలు చేస్తుందన్నారు. రైతులను, ఉద్యోగులను, కార్మికులను, వ్యాపారులను ఇలా ప్రతి వర్గాన్ని పీడిస్తుందన్నారు. దేశ సంపదను ఒకరిద్దరు బడా బాబులకు దోచిపెడుతుందని ఆమె విమర్శించారు. భారతదేశంలో రాజ్యాంగ విలువలని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా అధికారమే లక్ష్యంగా మోడీ నేతృత్వంలోని భాజపా పార్టీ చేస్తున్న అరాచక పాలనకు అంతం పలకాలని, తొమ్మిదేళ్ళ మోడీ పాలనలో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలపై అదనపు భారం మోపిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ప్రజాస్వామ్యం విలువను పెంపొందించే క్రమంలో లౌకిక శక్తులను ఐక్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ దేశానికి మార్గదర్శకం అనే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ యాత్ర కొనసాగిన రాష్ట్రాల్లో ప్రభంజనాన్ని సృష్టిస్తూ యాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో ఈ నెల 31న హైదరాబాద్‌లో కొనసాగనున్న పాదయాత్రకు ఖమ్మం జిల్లా పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలో మధిర నియోకవర్గం నుండి భారీ స్దాయిలో కాంగ్రెస్ కార్యకర్తలను రాహుల్ పాదయాత్రకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, అద్దంకి రవికుమార్, నిడమానూరి వంశీ, కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, ఐలూరు సత్యనారాయణరెడ్డి, సూర్యదేవర కోటేశ్వరరావు, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, వెంకయ్యబాబు, గద్దల లలాయ్య, ఎస్‌కె ఫయాజ్, ఎస్‌కె మదర్‌సాహెబ్, ఆదిమూలం శ్రీనివాస్, పుల్లూరి బాబు, మోదుగు బాబు, ఆదూరి శ్రీనివాస్, మైలవరపు చక్రీ, పగిడిపల్లి డేవిడ్, పుట్ట పుల్లారావు, బండారు నర్సింహారావు, బాణావత్ రమణానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## హైస్కూలులో మధ్యాహ్న భోజనం పరిశీలన

బోనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



ఆళ్ళపాడు కెవిఎం జడ్పీఎస్ఎస్ హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనం పిల్లలతో పాటు కలిసి శనివారం సర్పంచ్ మర్రి తిరుపతిరావు పరిశీలన చేశారు. వారికి మేను ప్రకారం రోజు వారి క్రయ పద్దతిలో ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, పీఈటీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



మరిపెడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త:
గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఉప ఆరోగ్య శాఖాధికారి, మాతా శిశు ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా॥ ఉమాగౌరి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలలకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా వ్యాధులు దరి చేరకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్, ఫోలిక్ ఆసిడ్, కాల్షియం మందులు ప్రతి గర్భిణీ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, వైద్యులు సతీష్, హారిక, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## కానిస్టేబుల్ పరీక్షపత్రంలో తప్పలను సరిచేయాలి



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:
రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 28న నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షపత్రంలో 8 తప్పులు దొర్లాయని వాటిని వెంటనే సరిచేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య అన్నారు. శనివారం మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రకటించిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలలో దొర్లిన తప్పులతో వేలాదిమంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. వాటిని వెంటనే సరిచేయాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యుద్ద ప్రాతిపదికన నష్టపోయిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు రాసిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అద్యక్షులు ఇరుగు అనిల్, యాకయ్య, దేవేందర్, వీరన్న, యాకాంబ్రం, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల టైం టేబుల్‌లో మార్చాలి



బోనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :
బీసీ గురుకుల పాఠశాలల పని వేళల్లో మార్పులు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ ఌ మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేసింది.సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, బీసీ వెల్ఫేర్ సొసైటగీ కన్వీనర్ లివింగ్సన్ మాట్లాడుతూ.... బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శికి పని వేళల్లో మార్పులు చేయాలని అనేక విజ్ఞాపనలు చేశామని, ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో జరిగిన చర్చల్లో ా సొసైటీ కార్యదర్శి పనివేళల్లో మారునపలు చేస్తామని హామీ ఇచ్చినా, నేటికి హామీని నెరవేర్చకపోవడంతో ధర్నా నోటీస్ ఇచ్చామన్నారు. ఇప్పటికైనా పనివేళల్లో మార్పులు చేస్తూ జీవో జారీ చేయాలని, లేని ఎడల ఈ నెల 13న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తామని తెలిపారు. బీసీ వెల్ఫేర్ గెస్ట్ ఉపాధ్యాయులకు దసరా సెలవుల కాలంలో మిగతా సొసైటీలు వేతనాలు చెల్లిస్తున్నట్లు గెస్ట్ ఉపాద్యాయులు కూడా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని బీసీ సెల్ వెల్ఫేర్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఖమ్మం జిల్లా కన్వీనర్ నాయకుడు, శివకృష్ణ, భవాని, ప్రవళిక, రవీందర్, వెంకటేశ్వర్లు, కృష్ణ, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని కలిగి ఉండాలి



మరిపెడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్నవారిని ఆదుకునే సేవాగుణాన్ని కలిగి ఉండాలని మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనాథలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ పేదలకు, అనాథలకు చేస్తున్న సేవలు వర్ణనాతీతమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ మండల కో ఆర్డినేటర్ జి. ఉపేంద్ర, వి. కృష్ణమూర్తి, భద్రయ య్య, రేఖ వెంకటేశ్వర్లు, కిషన్, వెంకన్న, లింగమూర్తి, ఎం. భద్రయ్య, నీల, పద్మ, లలిత, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## సాహస బాలురకు సన్మానం

కేసముద్రం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



కారు బావిలో పడిన సంఘటనలో ఒక చిన్నారితో సహా ముగ్గిరిని కాపాడిన స్థానిక విద్యార్థులు రంజిత్, సిద్దులను సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కేసము ద్రం-మహబూబాబాద్ బైపాస్ రోడ్డు గుండా ఈనెల 28 రాత్రి వెళుతున్న కారు ప్రమాద వశాత్తు పక్కనే ఉన్న వ్యవసాయబావిలోకి దూసుకుపోయిన సమయంలో అక్కడే ఉన్న రంజిత్, సిద్దులు సాహసం చేసి బావిలోకి దూకి రక్షణ చర్యలు చేపట్టిన విశయం తెలిసిందే. స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తూ హాస్టల్‌లో ఉంటున్న ఈ విద్యార్థులు చేసిన సాహసం వల్ల రెండేళ్ల చిన్నారితో పాటు తల్లి, కారు డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. తమకు గాయాలవుతున్నా పట్టించుకోకుండా బావిలో పడిన వారిని రక్షించేందుకు విద్యార్థులు చూపిన తెగువను పట్టణంలోని ప్రతి ఒక్కరు ప్రశంసించారు. ఈమేరకు సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఈ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వీరి సాహసాని న్ ప్రభుత్వం గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల నాగమణిశివకుమార్, వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, బిర్రు వెంకన్న, మిట్టగడపల ఆనందం, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రేణికుంట్ల సుధాకర్, సోమారపు మదార్ పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

మధిర, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



కేరళ రాష్ట్రానికి చెందిన జి రజకన్ను (80) వృద్దునికి పట్టణానికి చెందిన ఆర్కే ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు కొంత కాలంగా పాల్వంచ పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుండగా వయస్సు మీద పడటంతో అనారోగ్య కారణాలతో మధిరలో ఉన్న దూరపు బంధువు వద్దకు 2రోజుల క్రితం వచ్చాడు. అనారోగ్యానికి గురైన ఇతను శనివారం మృతి చెందడంతో దహన సంస్కారాలు చేయలేని పరిస్థితుల్లో మృతుని బంధువులు ఆర్కే ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఫౌండేషన్ ఛైర్మన్ దోర్నాల రామకృష్ణ, జ్యోతి ఆర్కే సుదర్శన్ దాతల సహకారంతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మదిరలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిసూనత ఎనోనన అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారిని పలువురు అభినందించారు.




## నేడు మాలమహానాడు నూతన కమిటీలు ఎన్నిక

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



రామవరం పట్టణంలోని అంబేద్కర్ పార్కు చెమన్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు మాలమహానాడు నూతన కమిటీలు ఎన్నుకోబడతాయని, ఈ విషయమై నియోజకవర్గ కమిటీ రామవరంలోని ఉన్న మాల మహానాడు కుటుంబాలకు ఇంటింటికీ తిరిగి సమాచాంర ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ హారవుతారని, మాలలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి అశోక్, పగిడిపల్లి శ్రీకాంత్, జెట్టి మోహన్, తాళ్ల నగేష్, విజయ్, రాంమోహన్, బడుగు భాస్కర్, కృష్ణ, పూర్ణ, కొరిమి సురేష్, క్రరీ పాయింట్ సురేష్, రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన మాచర్ల

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



మా ప్రాణాలను కాపాడండి మహాప్రభో మున్సిపాలిటీ పరిధిలోని న్యూగొల్లగూడెం 16వ వార్డుకు చెందిన సీపీఐ జాయింట్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్ అన్నారు. రైటర్‌బస్తీ, గొల్లగూడెం, త్రిమాత టెంపుల్ నుంచి కొంచెం దూరంలో సింగరేణికి చెందిన డంపింగ్‌యార్డు ఉందని, దీని వల్ల రాత్రి సమయంలో పొగతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య నుంచి తమను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ నవీన్‌కుమార్‌నరు కలిసి వినతి పత్రాన్ని అందించారు. అబ్దుల్లా, జానీమియా, అక్బర్ సోను, అహ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన డైలీవైజ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలి

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన డైలీవైజ్ వర్కర్లందరికీ క్రమబద్ధీకరించాలని నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఉల్వనూరు పరిధిలోని ఏజీహెచ్‌ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవైజ్ వర్కర్లు అనేకమైన డిమాండ్లతో పాఠశాల ఎదుట ధర్నా చేశారు. వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం మంగయ్యదొర, వజ్జా నరేష్, వజ్జా బాబురావు, ఆదిలక్ష్మి, సోలం కాంతమ్మ, కాలం పాపయ్య, గుగులోత్ భద్రు, సపావత్ రంగయ్య, కుంజా కృష్ణ, లకావత్ అనసూయ, పాయం కనకయ్యలు పాల్గొన్నారు.



# విద్యాప్రామాణాలను మరింత మెరుగుపర్చుకోవాలి

**- జిల్లా విద్యాశాఖధికారి**

**సోమశేఖరశర్మ**

*ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*



విద్యా ప్రామాణాలను మరింత మెరుగుపర్చాలని, ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు దృష్టిసారించాలని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. శనివారం తొలిమెట్టు కార్యక్రమంలో బాగంగా మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి సుబ్బన్నపల్లి, సీతారాంపురం, పూసుగూడెం పలు ప్రాధమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్ధుల తరగతి గదుల్లో సబ్జెక్టులపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆయన పర్యాటనలో భాగంగా సీతారాంపురం ప్రాధమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు సెలవుల్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఏ1 పరీక్షలు నవంబర్ 1నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు పిల్లలతో సాధన చేయించాలని, సెలవులు పెట్టవద్దని సూచించారు. చదువులో వెకనబడిన విద్యార్థులపై ప్రత్యక దృష్టి సారించి తొలిమెటున్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ పంపుసెట్లకు విధిగా కెపాసిటర్లు అమర్చుకోవాలి

*చంద్రుగొండ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



మండలంలోని రావికంపాడు గ్రామంలో రైతులకు వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు అమర్చి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ఏఈ నరసింహారావు రైతులకు తెలియజేశారు. పంపు సెట్లకు కెపాసిటర్లు అమర్చడం వల్ల పంపుసెట్లు కరెంట్ తక్కువ తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం పడకుండా చేస్తాయని, దానివల్ల తరచుగా ఫ్యూజులు పోకుండా అంతరాయం లేకుండా పనిచేస్తాయని, అదే విధంగా కెపాసిటర్ల వల్ల లో ఓల్టేజీ సమయంలో పంపుసెట్లపై భారం పడకుండా చేసి పంపుసెట్ల వైండింగ్ కాలకుండా కాపాడుకోవచ్చన్నారు. ఏఈతో పాటు ఎస్ఎల్ఐ సత్య నారాయణ, ఎల్ఎం సతీష్, రైతులు రవీందర్, కృష్ణార్జునరావులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌స్కూల్‌ను సందర్శించిన ఎంపీపీ

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ భూక్యాసోనా పరిశీలిం చారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వారి ప్రతిభను మెచ్చుకున్నారు. మద్యాహ్నా భోజనంలో భాగంగా వంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరాణి, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్‌లు పాల్గొన్నారు.

## చాతకొండ హైస్కూల్‌లో బెటాలియన్ సిబ్బంది క్లీన్ అండ్‌గ్రీన్

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని చాతకొండ ఆరవ బెటాలియన్ కమాండెంట్ రమణారెడ్డి అన్నారు. మండలంలోని చాతకొండ హైస్కూల్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహజంచారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పారిశుధ్యపనులు చేసినట్లు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం దేవదాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, అడిషనల్ కమాండెంట్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, కాళిదాసు, వీరన్న, ఆర్ఐ శ్రీనివాస్, ఎం.శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 'వార్తా' కథనంపై కదిలిన విద్యుత్‌శాఖ

**- 24 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులు**

**- అన్నదాత ముఖంలో ఆనందం...**

**వార్తా యాజమాన్యానికి అభినందనలు తెలిపిన రైతులు**

*చంద్రుగొండ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలి నెల రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు అంటూ శుక్రవారం వార్తా పత్రికలో వెలువడిన శీర్షికతో విద్యుత్ అధికారులు స్పందించి శనివారం స్థానిక ఏఈ దగ్గరుండి మద్యాహ్నాం వరకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అన్నదాతలకు అందించారు. అంటే వార్తా కథనంపై కదిలిన అధికారులు కేవలం 24 గంటల్లోనే కొత్తగూడెం వెళ్లి మరో ట్రాన్స్‌ఫార్మర్ తెప్పించి కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేయడంతో అన్నదాత ముఖంలో ఆనందాలు వెలిగి వార్తా యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శనివారం అన్నదాతలంతా పంట పొలాలకు నీరు పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ... మండలంలోని ప్రజలకు నేను కొత్తగా రావడం వల్ల మండలం గురించి తెలుసుకునేందుకు కొంత జాప్యం జరుగుతుందని అన్నారు. ఇప్పటి నుంచి అటువంటి ఏమీ జరగకుండా చూస్తామని తెలిపారు. మీ ఏరియా లైన్‌మెన్ మా సిబ్బంది ఎవరైనా స్పందించకపోతే నాకు సమాచారం ఇస్తే మీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. మా సిబ్బంది ఇబ్బంది కలిగే విధ:గా మాట్లాడిన మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**- దమ్మున్న 'వార్తా' యాజమాన్యానికి ధన్యవాదాలు : రైతు రవీందర్‌బాబు**



నిజాలు నిగ్గు తేల్చే పత్రికల్లో మండలంలో దమ్మున్న పత్రిక 'వార్తా' పత్రిక అని అన్నారు. అందువల్లనే రైతులం నెల రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్ కాలి కష్ట పడుతున్న పట్టించుకోని అధికారులపై శుక్రవారం వార్తా పత్రికలో వచ్చిన కథనంపై విద్యుత్ శాఖ అధికారులు 24 గంటలు గడవకముందే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి మా రైతులు కష్టాలు తీరేందుకు అధికారులు కదిలివచ్చి పనిచేసే విధంగా వార్తా రాసిన వార్తా యాజమాన్యానికి మా రైతాంగం తరపున ధన్యవాదాలు అంటూ రవీందర్ తెలిపారు.

# 36వ వార్డులో ఎన్‌సీడీ కిట్లను అందజేసిన డీఎంహెచ్‌వో

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని కూలీలైన్ 36వ వార్డులో డీఎంహెచ్‌వో దయానందస్వామి పాల్గొని ఎన్‌సీడీ కిట్లను అందించారు. కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. బీపీ, షుగర్ టెస్టులు చేసి మందులు ఉచితంగా అందించారు. అదే విధంగా



ఇంటింటికీ తిరిగి ఎన్‌సీడీ సర్వే చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, సీహెచ్‌వో రాంప్రసాద్, పీహెచ్ఎన్ జి.లక్ష్మి, హెచ్‌వీ నిర్మల, ఏఎన్ఎం సోనియా, విజయలక్ష్మి, ఆర్‌పీ మానస, అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా అధ్యక్షురాలు రాజేశ్వరి, ఆశావర్కర్ నిరోషా, వార్డు పెద్దలు పాల్గొన్నారు.




## రెజ్లింగ్ పోటీలకు క్రీడాకారులు సిద్దంగా ఉండండి

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*
రెజ్లింగ్ క్రీడాకారులంతా త్వరలో ప్రారంభం కానున్న రాష్ట్ర, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు విభాగాల్లో పాల్గొనేందుకు బాలబాలికలు, యువతీ యువకులు సిద్దంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాశీహుస్సేన్ తెలిపారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన బాధ్యతలు చేపట్టిన కాశీహుస్సేన్ శ్రీ ఇంక్లైన్‌లో రెజ్లింగ్ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను గురించి పరిశీలించారు. క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాల గురించి పరిశీలించారు. క్రీడాకారులకు త్వరలో ప్రారంభం కానున్న రెజ్లింగ్ క్రీడలో గెలుపొందేందుకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మొగిలి, కృష్ణారావు, గుగులోత్ కృష్ణ, నిహారిక, వెంకట ప్రసాద్, కోచ్‌లు జశ్వంత్, నీరజ్, సీనియర్ క్రీడాకారులు తరుణ్, రాజారావు, వినయ్‌లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు

*కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*
వచ్చే నెల 3వ తేదీన జరగనున్న మూడుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో మునుగోడు అసెంబ్లీ బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకచారాచారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు యువతను మద్యం మత్తులోదించి వారు ఆలోచించుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదని మండిపడ్డారు. జిల్లా ఇంచార్జి ఇర్సా కామరాజు, సాయి, తడికల శివకుమార్, నాగుల రవికుమార్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, నల్లగట్ల రఘు పాల్గొన్నారు.

## జెడ్పీ స్థాయి సంఘాల సమావేశం

*కొత్తగూడెం, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



జెడ్పీ కార్యాలయంలో శనివారం స్థాయి సంఘాల సమావేశాన్ని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహజంచారు. ప్రణాళిక, ఆర్థిక స్థాయి, గ్రామీణాభివృద్ది స్థాయి, వ్యవసాయ స్థాయి, విద్య, వైద్య, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమ స్థాయి, పనుల స్థాయి సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. 1,2,4,7 స్థాయి సంఘాలకు జెడ్పీ చైర్మన్ అధ్యక్షత వహించగా, 3వ స్థాయి సంఘ కమిటీ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్‌రావు, 6 కమిటీకి భూక్యా కళావతిలు అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత,జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



షుగర్ వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులతో కూడిన కిట్లను పంపిణీ చేస్తుంది. పైసా ఖర్చు లేకుండా మందులు అందజేస్తుం డటంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా శనివారం 31వ వార్డులో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు., వైద్యులు, బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు చేసి మందుల కిట్లను అందించారు. వైద్య సిబ్బంది ఏఎన్ఎం భవాని, సర్వేశ్వరి, ఆశా వర్కర్ దేవి, అంగన్‌వాడీ సిబ్బంది కృష్ణవేణి, నాగమణి, పరమేశ్వరి, రజిత, పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

*పాల్వంచ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



పాల్వంచ ప్రభుత్వం డిగ్రీ కాలేజీలో 2022-23 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులు నియామకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నప్పయ్య తెలిపారు. ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్, డైరీ సైన్స్‌లలో ఒకటి చొప్పున మొత్తం మూడు ఖాళీలు ఉన్నాయని, అప్లికేషన్స్ స్వీకరించబడుతుందని, ఇంటర్వ్యూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో నవంబర్ 1న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

## రెండోరోజు కొనసాగిన వాలీబాల్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన ప్రకాశం స్టేడియంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడవ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలు రెండవ రోజు హోరాహోరీగా జరిగాయి. పురుషుల విభాగంలో నిమాజాబాద్ జట్టుపై మహబూబ్‌నగర్ జట్టు 3.1 తేడాతో విజయం సాధించింది. నల్గొండ జట్టుపై రంగారెడ్డి జట్టు 3.0 తేడాతో విజయం సాధించింది. ఆదిలాబాద్ జట్టుపై హైదరాబాద్ జట్టు, వరంగల్ జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో వరంగల్, కరీంనగర్ జట్టుపై విజయం సాధించింది. నిజామాబాద్ జట్టుపై కరీంనగర్ జట్టు విజయం సాధించింది. రంగారెడ్డి జట్టుపై ఆదిలాబాద్ జట్టుపై విజయం సాధించింది.

# ప్రభుత్వ పథకాలకు బడ్జెట్‌లో కోతలు విధించడం మానుకోవాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు పనిభద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు అమలు కోసం ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌ఫాషా అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభ శనివారం నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ, ఆశా, ఎన్‌హెచ్ఎం, కస్తూర్బాగాంధీ, సర్వశిక్ష అభియాన్, ఐకేపీ తదితర పథకాల్లో పనిచేస్తున్న సుమారు కోటి మందిలో అత్యధికులు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలేనని, సమాజసేవలో




అంకితభావంతో పనిచేస్తున్న వీరిపట్ల ప్రభుత్వాలు శ్రమకు తగ్గ ఫలితం అందించకుండా శ్రమదోడిపికి పాల్పడుతున్నారని విమర్శించారు. పాఠశాలల డ్రాపౌట్లను తగ్గించడం, మాతా శిశు మరణాలను నిరోధించడం, పౌష్టికాహార లోపాన్ని అందించడం, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంలో స్కీం వర్కర్ల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, సత్తెనపల్లి విజయలక్ష్మి, పుష్పావతి, గోనెమణి, సుగుణ, అరుణ, వహీదా, కాంత, మంగ, సరోజ, కొమరమ్మ, రామలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు ఇంటర్వ్యూలు

*కొత్తగూడెం, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్‌లు, డిపార్ట్‌మెంట్‌లలో తరచూగా విధులకు గైర్హాజరవుతున్న కార్మికులు, ఉద్యోగులను శనివారం రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జీకేవోసీ పీవో రమేష్, పీవీకే 5 ఏజెంట్ రవీందర్, డీజీఎం సామ్యూల్ సుధాకర్, డాక్టర్ పరశురాములు పాల్గొని మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, ఎందుకు గైర్హాజరవుతున్నారో తెలుసుకున్నారు. మొత్తం 77 మంది వంద లోపు మస్టర్లు ఉన్న కార్మికులను కౌన్సిలింగ్‌కు పిలిచారు. వారిలో 58 మంది కార్మికులు హాజరయ్యారు.



# ఆశ్రమ దినసరి వర్కర్ల సమ్మె కు సిపిఐ మద్దతు

**ఆశ్రమ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**
**-ఏఐటియుసి డిమాండ్**

**దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 29 ప్రభాతవార్త :**
ఆశ్రమ పాఠశాలల వర్కర్లు తలపెట్టిన నిరవదిక సమ్మెకు స్థానిక సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు తన మద్దతు ప్రకటించారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ గిరిజన ఆశ్రమ దినసరి వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెకు శనివారం ఆయన సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలకు అతీతంగా కార్మికుల పక్షాన ఎంతటి పోరాటానికైనా సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ( అనంతరం దినసరి వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు బి వెంకన్న మాట్లాడారు.

**విద్యార్ధులతో ఆశ్రమాలలో వంటలు :**

విద్యార్ధులతో ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో వంటలు చేయించి విద్యార్ధులను పస్తులు లేకుండా ఉపాధ్యాయులు చొరవతీసుకున్నారు. విద్యార్ధులతో కనీసం తరగతి గదులు శుభ్ర పరుచుకునే సమయంలోనే అనేక ఆంక్షలు పెట్టిన ప్రభుత్వాలు , నేడు ఏకంగా విద్యార్ధులతో వంటలు చేయిస్తూ ,వారి ఫోటోలు సోషల్ మీడియాలలో వైరల్ అవుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిరసన సమ్మె చేసిన వారిలో పెద్దగొల్లగూడెం,అంకంపాలెం, పార్కలగండి, దమ్మపేట, చీపురుగూడెం, కావడి గుండ్ల, అశ్వారావుపేట, అనంతారం, సున్నంబట్టి, పెద్ద వాగు ప్రాజెక్టు ఆశ్రమ పాఠశాలల వర్కర్లు, హాస్టళ్ళ వర్కర్లు పాల్గొన్నారు.

# జాగృత్ న్యూరో వైద్య శిబిరానికి స్పందన

<u>*వైద్యవిభాగం ఖమ్మం, అక్టోబర్ 29ప్రభాతవార్త:*</u>

ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని జాగృత్ గ్యాస్ట్రో, న్యూరో,యూరో, ఎండోక్రైన్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష ఆధరణ,స్పందన లభించింది. ఈ శిబిరంలో మెదడుకు సంబంధించిన వివిధ రుగ్మతలపై రూ.3వేల విలువ చేసే పరీక్షలను కేవలం రూ.600లకు మాత్రమే రాయితీపై రోగులకు అవకాశం కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన శిబిరంలో సుమారు 250 మందికి పైగా రోగులు హాజరయ్యారు. కాగా స్క్రీనింగ్ టెస్టులో సుమారు 50 మందికి





బ్రెయిన్ స్ట్రోక్ ఉన్నట్లు తొలిసారిగా శిబిరంలో నిర్ధారించారు. అదే విధంగా 20 మందికి బ్లడ్ ప్లషర్, 30 మందికి షుగర్, 20 మందికి కొలెస్ట్రాల్, 10 మందికి హార్ట్ సమస్యలు ఉన్నట్లు ఈ పరీక్ష ద్వారా గుర్తించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ నిఖిల్ రేపాక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు పరదేశి, దుర్గాప్రసాద్, మనోజ్,శ్రీకాంత్, పిఆర్‌వోలు నవీన్,కళ్యాణ్‌బాబు,సతీష్,ఆసుపత్రి సిబ్బంది ఫాతిమా,బేబీ,కృష్ణవాసు,లోకేష్ కళ్యాణ్,వెంకట్, భాగ్యలక్ష్మి ,కృష్ణ, నరసింహారావు, స్వీటీ,జబ్బార్,రమేష్,ల్యాబ్ సిబ్బంది స్వప్న,ఉపేందర్, సాయి,శ్రీను, కళ్యాణ్,మెడికల్ సిబ్బంది కిరణ్,సాయి, లక్ష్మి,సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## -డా.తెల్లం వెంకట్రావు

<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మరియు భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం గ్రామంలోని పట్టణ కార్యదర్శి బింగి నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ గ్రామకమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా డా.తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, రానున్న ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి గెలుపుకోసం ప్రతి కార్యకర్త ఇప్పటి నుండే కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించాలని, ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల అద్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, అధికార ప్రతినిధి ఎండీ జానిపాషా, ఎంపీటీసీలు మద్ది వనజ, మడకం రామారావు, సర్పంచ్ సోడి జ్యోతి, ఆ పార్టీ నాయకులు మద్ది రాము, అయ్యపురెడ్డి శ్రీధర్, రబ్బాని, అనిల్, నాగేందర్‌రెడ్డి, నాగరాజు, చిన్నబాబు, జీరి సత్యనారాయణరెడ్డి, డేగల రవి, మోతుకూరి యేసు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు కోసం దళారులను నమ్మవద్దు

## -నియోజకవర్గంలో దళితబంధు పేరుతో అక్రమాలు

<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>

భద్రాచలం నియోజకవర్గంలో దళిత బంధు పథకం ఇప్పిస్తామని కొంతమంది దళారులు చెపుతున్న మాటలను నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ దుమ్ముగూడెం మండల అద్యక్ష, కార్యదర్శులు మోతుకూరి శ్రీకాంత్, పొడుతూరి నాగరాజులు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితుల్లో పేదరికాన్ని తొలగించేందుకు దళిత బంధు అనే ప్రతిష్టాత్మకమైన పథకాన్ని ప్రవేశపెట్టారని, మొదటిసారిగా నియోజకవర్గానికి 100 యూనిట్లు మంజూరు చేశారని, రెండవ విడతగా నియోజకవర్గానికి 500ల యూనిట్లు దళిత బంధు పథకానికి విడుదల చేస్తామని ప్రకటన చేసిందని, రెండవ నోటిఫికేషన్ రాకముందే భద్రాచలం నియోజకవర్గంలోని కొంతమంది దళారులు యూనిట్‌కు రూ.50వేలు ఇస్తే మంజూరు చేపిస్తామని మాయమాటలు చెపుతున్నారని, వారి మాటలను నమ్మి దళితులు మోసపోవద్దని వారు హెచ్చరించారు. దళితబంధు పథకానికి ఎటువంటి డాక్యుమెంట్స్ అవసరం లేదని, లబ్ధిదారులకు కులం, ఆదాయంకార్డు ద్వారానే ఎంపికలు జరుగుతాయని వారు తెలిపారు. దళిత బంధు పథకం అనేది నిరంతర ప్రక్రియ అని, దళితుల కుటుంబాలలో వెలుగులు నింపేందుకే పెద్దమనస్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, వారు గుర్తు చేశారు. దళిత బంధు పథకం ఇప్పిస్తామని, దళారులు చెప్పే మాయమాటలను నమ్మవద్దని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిలకర్ర గంగరాజు, నాయకులు కొప్పుల సాగర్, కంచర్ల కమలాకర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణను పరామర్శించిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు

<u>*జూలూరుపాడు, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u>



మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వందనపు సత్యనారాయణను శనివారం తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు, పెండ్యాల విజయభాస్కర్, కొదుమూరి శ్రీనివాసరావులు పరామర్శించారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆయనను కాకర్ల వెళ్లి పరామర్శించి దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కంభంపాటి రమేష్, దారా రమేష్, పల్లపోతు సాయిబాబా, మొరిశెట్టి భవాని ప్రసాద్, పసుమర్తి అనంతం, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, పెండ్యాల రామనరసింహారావు, కొదుమూరి మల్లికార్జు న్‌రావు, రమేష్, కంచర్ల రామారావు, పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గృహిణి ఆత్మహత్య

<u>*చుంచుపల్లి, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u>

చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ పంచాయతీ సింగరేణి ఉద్యోగి సముద్రాల సుధాకర్ కుటుంబం క్వార్టర్స్‌లో నివసిస్తున్నారు. అతని భార్య మల్లీశ్వరి (45) అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. అదే విధంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలంలోకి టూటౌన్ పోలీసులు చేరుకొని మృతదేహాన్ని జనరల్ ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపర్చారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# మనుగోడులో ప్రచారం నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>

మునుగోడులో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి శనివారం మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని అయిన రమణారెడ్డి గత రెండు రోజులుగా మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి గెలుపుకోసం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నాడు. మునుగోడులోని నాంపల్లి గ్రామం వద్ద శనివారం జరిగిన సంతలో కాంగ్రెస్ పార్టీ బ్యాలెట్ పేపర్‌ను సూచిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధికి ఓటు వేయాలని, ఓటర్లను అభ్యర్ధించాడు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రచారంలో భాగంగా ఓటర్లను చైతన్యవంతం చేశారు. స్వతహగా వాక్ చాతుర్యం కలిగిన రమణారెడ్డి మాటలకు ఓటర్లు ఆకర్షితు లవుతున్నారని ప్రభాతవార్తకు తెలిపారు.

# మండలంలో పూర్వ వైభవం వైపు కాంగ్రెస్ అడుగులు

## - ఇందిరా వర్ధంతి సందర్భంగా ముస్తాబవుతున్న విగ్రహాలు

## - దళితులు దగ్గరుండి పనిచేయిస్తున్న వైనం

<u>*చంద్రుగొండ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u>

చంద్రుగొండ మండలంలో మళ్లీ కాంగ్రెస్ పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తుంది. అందుకు ఉదాహరణ దళిత కుటుంబంలో ఉన్న కాంగ్రెస్ యువ నాయకులు పార్టీని నమ్ముకొని పార్టీ కోసమే అహర్నిశలు పనిచేస్తునన బడుగు శంకర్, బడుగు వెంకటేష్ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండల ప్రధాన సెంటర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి రేపు జరిగే వర్ధంతి సందర్బంగా దగ్గరుండి రంగులు వేయిస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. రేపు జరిగే ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు మండలంలో అన్ని గ్రామాల్లో జరిగేలా కార్యకర్తలు ఏర్పాట్లు చేసుకోవాలని పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. అదే విధంగా ప్రధాన సెంటర్‌లోజరిగే వర్ధంతి వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు విధిగా తరలివచ్చి ప్రధాన సెంటర్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ హుస్సేన్ కార్యకర్తలకు సూచించారు. ఈ సారి తప్పకుండా చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు దళితులు దగ్గరుండి అన్ని కులాల వారు ఏకమై కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందిరాగాంధీ వర్ధంతి నుంచి కాంగ్రెస్ కార్యక్రమాలు అన్ని నిర్వహిస్తామని గత వారం రోజుల క్రితం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఏది ఏమైనా మండలంలో అధికార పార్టీలో వర్గ విబేధాలతో విడిపోవడంతో కాంగ్రెస్ ఆది ఆసరా చేసుకొని మళ్లీ మండలంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చేలా ఉందని మండలంలోని పార్టీ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

**- పార్టీ గెలుపే మా లక్ష్యం : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ హుస్సేన్**



చంద్రుగొండ మండలంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మండల నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని పార్టీని ముందుకి తీసుకెళ్లే అధికార పార్టీ చేస్తున్న దోపిడీ దౌర్జన్యాలను ప్రజలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు చేపడుతామన్నారు.

**- కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుంది : జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి**



చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్‌కు మళ్లీ పూర్వ వైభవం వచ్చి ఒకప్పుటి కాంగ్రెస్ మండలంలో కంచుకోటా పేరు ఉంది. అలాంటిది మళ్లీ అదే పేరు రాబోతుందని వెంకటరెడ్డిని తెలిపారు. ఈసారి మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అందుకు వేదిక రేపు జరిగే ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నుంచే కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి చర్యలు

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు

ఖమ్మం,అక్టోబర్ 29 (ప్రభాతవార్త):




నవంబర్ 12న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సాయంత్రం న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ.. నవంబర్ 1 నుంచి ముందుస్తు పరిష్కార ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఈసారి జాతీయ లోక్ అదాలత్‌లో వినియోగదారుల ఫోరం, లేబర్ కోర్టు కేసులను కూడా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. మోటార్ వాహన కేసులు, కుటుంబ తగాదాలు, చెల్లని చెక్కు కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలతక్షలో పరిష్కరించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు.జిల్లాలో మెజిస్ట్రేట్ కోర్టులలో 17వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో కనీసం పది శాతం పరిష్కరించేలా మెజిస్ట్రేట్‌లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. చలానా కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులను కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. మోటార్ వాహనాలకు సంబంధించి భీమా కేసులను ముందుస్తు లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తామని న్యాయమూర్తి తెలిపారు. నవంబర్ 2న న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, నవంబర్ 3న నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ,నవంబర్ 9న యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీల లోక్ అదాలత్‌లు జరుగుతా యన్నారు. నవంబర్ 9న న్యాయసేవా సంస్థల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 31 నుంచి నవంబర్ 13 వరకు వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. న్యాయ విజ్ఞాన ప్రచారం ద్వారా పౌరులను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో గ్రామ గ్రామాన న్యాయ సహాయం, న్యాయ సేవా సంస్థలు అనే విషయాలపై ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటి ప్రారంభ కార్యక్రమం 31న సాయంత్రం న్యాయసేవా సదన్‌లో నిర్వహిస్తామన్నారు. జైళ్లలో మగ్గుతున్న ఖైదీల సంక్షేమం కోసం హక్ హమారా భౌతోహై కార్యక్రమం నవంబర్ 1 నుండి 12 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




# హోంగార్డ్ ఆఫీసర్స్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

ఖమ్మం క్రైం, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):



జిల్లాలోని హోంగార్డు ఆఫీసర్స్ కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్య రంగంలో ప్రతిభతో రాణిస్తున్న హోంగార్డు కుటుంబ సభ్యుల్లోని విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, అలాగే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డులకు మంజూరైన మెడికల్ బిల్లుల మొత్తాన్ని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా విధి నిర్వహణలో భాగంగా మరణించిన హోంగార్డు బాధిత కుటుంబాలకు నగదు చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. 45 మంది హోంగార్డు ఆఫీసర్స్ కుటుంబాలకు మొత్తం రూ.4,57,00 (నాలుగు లక్షల యాభై ఏడు వేలు) అందజేశారు. ఆర్ఐ శ్రీశైలం, హోంగార్డు అసోసియేషన్ రఫీ పాల్గొన్నారు.

# 31న ఛలో భారత్ జోడో యాత్ర

## -భారీగా తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులకు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపు

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం :



దేశ సమైక్యతకు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కుల,మత,ప్రాంత బేధాభిప్రాయాలకు అతీతంగా సమస్త జాతిని ఏకం చేసుకుంటూ సాగుతున్న భారత్ జోడో యాత్రకు ఈ నెల 31న భారీగా తరలిరావాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాటి మహాత్మాగాంధీ చేపట్టిన దండి సత్యగ్రహాన్ని తలపించేలా సాగుతున్న ఈ యాత్రకు మన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి, ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత, మాజీ జిల్లా అనుబంధ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,ప్రస్తుత, మాజీ బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సాగుతున్న ఈ యాత్ర ప్రస్తుత తెలంగాణలోకి ప్రవేశించిందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 31న షాద్‌నగర్ పరిధిలో కొత్తూరులో ప్రారంభమయ్యే యాత్రలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలకు రాహుల్‌గాంధీతో కలిసి నడిచే అవకాశం కల్పించారని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందరిని సమన్వయ పరుచుకొని వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అసోసియేషన్ సభ్యులకు అండగా ఉంటా

స్తంభాద్రి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):

గత 12 ఏండ్ల నుంచి సామిల్ అసోసియేషన్ సభ్యులకు చేదోడు వాదోడుగా అండగా ఉంటూ ఎన్ని ఇబ్బందులు వచ్చినా నేనున్నానని భరోసా కల్పిస్తున్నట్లు సామిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాస మల్లికార్జున అన్నారు. శనివారం యూనియన్ ప్యానెల్ పురస్కరించుకొని నవంబర్ 6వ తేదీన జరగున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ ప్యానెల్ తరుపున బాస మల్లికార్జున్ ప్రవేశపెట్టిన ప్యానెల్ ద్వారా అధ్యక్షులుగా చిత్తలూరి నర్సయ్య, కార్యదర్శిగా మల్లికార్జున ప్యానెల్‌లో అసోసియేషన్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో సామిల్ అసోసియేషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బాసటగా నిలుస్తామని ఈ సందర్భంగా ప్యానెల్ పత్రాలను అందజేశారు. తెలంగాణ సామిల్ అసోసియేషన్‌కి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ పల్లి ఉపేందర్, కార్యదర్శి కందిమళ్ళ చంద్రశేఖర్‌ల సమక్షంలో ఈ ప్యానల్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.



# పేదలకు దోమ తెరల పంపిణీ

స్తంభాద్రి,అక్టోబర్ 29 (ప్రభాతవార్త):



నిరుపేదలకు దోమ తెరలు, అల్పాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. వాసవి మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ, మాతృభూమి సేవా సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో అశ్వధ్ పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేద వృద్ధులకు, మహిళలకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్, నిర్వాహకులు జ్యోతిరెడ్డి, పుష్ప, రమాదేవి, నవ్య, రాజు, నన,వివిధ కుటుంబాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వెంకటేష్ ఫ్యామిలీకి కృతజ్ఞతలు తెలిపారు.

# పాల సేకరణ కేంద్రాలుగా సహకార సంఘాలు

రఘునాథపాలెం, అక్టోబర్ 29(ప్రభాతవార్త):




పాల సేకరణ కేంద్రాలను సహకార సంఘాలుగా రూపుదిద్దుకొని రిజిస్ట్రేషన్ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమైక్య జనరల్ మేనేజర్ ఈ.మల్లయ్య కోరారు. శనివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పాల పరిధి ప్రత్యేక అధికారి బి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాల ఉత్పత్తిదారులు పాడి పరిశ్రమను ప్రోత్సహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో యూనిట్ ఇంచార్జ్‌లు, సూపర్‌వైజర్లు నాణ్యత కలిసిన పాల సేకరణపై దృష్టి సారించాలని సూచించారు. విజయ డైయిరీలో పాల సేకరణకు చెల్లిస్తున్న ధరలను, వాటితో పాటు నగదు ప్రోత్సాహకం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. బకాయి ఉన్న పాల సేకరణ నగదు ప్రోత్సాహలను ప్రభుత్వం విడుదల చేసే విధంగా కృషి చేస్తామన్నారు. రాయితీలపై మినరల్ మిక్చర్ కాల్షియం, పశు దాణా పాల ఉత్పత్తిదారులకు అందించబడుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన పాల సేకరణ మాత్రమే చేయాలని రైతులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాల సేకరణ గణనీయ పెంపుదలకు కృషి చేయడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలన్నారు. విజయ డైయిరీ ఉప సంచాలకుల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక స్పెషల్ క్యాడర్ డిప్యూటీ జనరల్ రిజిస్ట్రార్ మనోజ్‌కుమార్, డిడి ఇ.సత్యనారాయణ, మేనేజర్ ఆర్.భరత్‌లక్ష్మి, జూనియర్ మేనేజర్ పి.అశోక్‌కుమార్,పాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల వెంకటయ్య, పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై కార్యాచరణ

రఘునాథపాలెం, అక్టోబర్ 29(ప్రభాతవార్త):

అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కార్యాచరణ రూపొందించి భవిష్యత్‌లో జరిగే ఉద్యమాలకు సహకరించాలని ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. రఘునాథపాలెం మండల కేంద్రంలో కార్మికుల అడ్డా ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నవంబర్ 7న నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐఎఫ్‌టియు నాయకులు పటేల్,శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# మంత్రి పువ్వాడను కలిసిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:
మునుగోడు నియోజకవర్గంలోని కొంపెల్లి గ్రామంలో ఇంచార్జిగా ఉన్న రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాజ అజయ్‌కుమార్‌ను శనివారం మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడకు వెళ్లిన మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్



అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, తాతా రమణ, కలగూర శంకర్, రామసహాయం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

మణుగూరు రూరల్,అక్టోబర్ 29 ప్రభాతవార్త:



కార్తీక శుద్ధ చతుర్ధి రోజున ప్రజలు నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. చవితి పర్వదినం పురష్కరించుకుని శనివారం మణుగూరు మండలం గాంధీబొమ్మ సెంటర్‌వద్ద గల పురాతన శివాల యంలో భక్తులు పోటెత్తారు. మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయ ంలోని నాగదేవతకు పాలు పోసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారి జాము నుండే పుట్టలో పాలు పోసేం దుకు భక్తులు క్యూ కట్టారు. నాగుల చవితి రోజున నాగదేవతని పూజిం చడం వలన సర్పదోషాలు, తొలగిపోతాయని నమ్ముతారు. మండల పరిధిలోని ముత్యాలమ్మనగర్,టెలిఫోన్ ఎక్స్చేంజ్, ఆదర్శనగర్, సుంద రయ్య నగర్‌లోని నాగుల పుట్ట తదితర ప్రాంతాల్లోని పాము పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితి పండుగ రోజున అందరూ తమ కుటుంబం సంతోషంగా ఉండాలని నాగదేవతకు పూజలు చేశారు.

## అతిథి అధ్యాపకులకు ధరఖాస్తులు ఆహ్వానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:
మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారి నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు కామర్స్-1, తెలుగు-1 ఖాళీలు ఉన్నాయని, పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు ఉండి నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగిన టీచింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆసక్తి కలిగిన అభ్యర్థులు నవంబర్ 1 తేదీ సాయంత్రం 4:30 గంటల వరకు ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:



మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో బీసీ గురుకులాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మణుగూరు బీసీ గురుకులం ఉపాధ్యాయులు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బి.భాస్కర్, మీరా హుస్సేన్, సీతారామయ్య, కుమారస్వామి, విజలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమీస్ఫూర్తి ఆర్థిక సహాయం

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్29 :
గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యచికిత్స నిమిత్తం మొండికుంట గ్రామానికి చెందిన దండి లింగయ్యకు శనివారం రూ.10వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో కె.సోమ య్య, ఇ.నారాయణ రాజు తదిత రులు పాల్గొన్నారు.



## నూతన పెట్రోల్ బంక్ ట్రయల్ రన్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:



మండలంలోని రామానుజవరం గ్రామం వద్ద నూతనంగా భారత్ పెట్రోలియం కంపెనీ వారు నిర్మించిన గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ ట్రయల్ రన్ శనివారం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్‌ను జీసీసీ డీఎం కుంజా వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గిరిజన పెట్రోల్ బంక్ స్థల సేకరణ ఐటీడీఏ పీవో సహకారంతో జరిగిందన్నారు. బీపీసీఎల్ కంపెనీ ద్వారా నిర్మించుకున్న పెట్రోల్ బంక్ ద్వారా 8 మంది గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ పెట్రోల్ బంక్‌ను జీసీసీ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ కిషన్, నాగరాజు, ఎఫ్ఏసీ అగర్వాల్, మణుగూరు మేనేజర్ దావీద్, భూషయ్య, దీప్‌లాల్, నర్సింహారావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఈ 31న బీజేపీ వ్యతిరేక విధానాలపై నిరసన ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:
ఈ నెల 31న మణుగూరు మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ వ్యతిరేక విధాలపై పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా మోటార్ సైకిల్ నెట్టుకుంటూ ర్యాలీ నిర్వహించనున్నట్లు అదేవిధంగా నవంబర్ 1న పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా టీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ బండలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయా విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు శనివారం తెలిపారు. పెద్ద ఎత్తున యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కొండాపురం మైన్ కార్మికుల బైక్ ర్యాలీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని కార్మికుల ఆధ్వర్యంలో శనివారం ద్విచక్రవాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, రక్షణ అధికారి మధుబాబు, ఫిట్ ఇంజనీయర్ విజయ్‌పాల్, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్29:



మణుగూరులో నవంబర్ 27న నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలో యూటీఎఫ్ జిల్లా మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని పలువురు వ్యాపారులు, అసోషియేషన్ల నిర్వహకులు, ప్రముఖులను కలిసి మహాసభల విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల నాయకులు ఇంద్రసేనారెడ్డి, కారం సీతారామయ్య, కుమారస్వామి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు

అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్29 :



మండలంలోని ప్రజలు శనివారం నాగులచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు పుట్టలో పాలుపోసి పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయాల్లో పూజలు చేయడంతోపాటు పుట్టల్లో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఎన్‌టీఆర్ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

పినపాక ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నాయకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు ఈనెల 31న జరుగుతున్న సందర్భంగా టిడిపి కార్యకర్తలు అభిమానులు జయప్రదం చేయాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ధర్మరాజుల శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని జానంపేటలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద పలు కార్యక్రమాలను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతాయని కావున తెలుగు ప్రజలకు తెలుగువారి ఆత్మగౌరవాన్ని తెలుగుతనాన్ని ప్రపంచంలో చాటి చెప్పినటువంటి నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జరుగుతున్న కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు మాధవిలత, మణుగూరు పట్టణ అధ్యక్షులు కూచిపూడి బాబు, బూర్గంపహాడ్ మండల నాయకులు కూరపాటి శ్రీనివాస్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మొదరమెట్ల శ్రీనివాసరావు, పినపాక మండల కార్యదర్శి ధర్మరాజుల శంకర్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గురి ప్రాణాలు కాపాడిన ఇద్దరు విద్యార్థులు

**- విద్యార్థుల సాహసం స్ఫూర్తిదాయకం**

**- అభినందించిన మంత్రి సత్యవతి**

ఇల్లెందు, ప్రభాతవార్త :

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో శుక్రవారం కారు అదుపుతప్పి వ్యవసాయ బావిలో పడి, నలుగురు మృతి చెందగా, మరో ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డ విషయం విధితమే. ఆ ముగ్గురిని కాపాడింది పదో తరగతి విద్యార్థులని తెలిసింది. కారు బావిలో పడ్డ సమయంలో అటుగా వెళ్తున్న సిద్ధు, రంజిత్ అనే పదో తరగతి విద్యార్థులు గుర్తించి వెంటనే కారు అద్దాలు పగలగొట్టి ముగ్గురిని కాపాడినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అయింది. ప్రమాదం జరిగిన వెంటనే



చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురిని కాపాడి రియల్ హీరోస్ అంటూ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రశంసించినట్లు తెలిసింది. విద్యార్థులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు స్ఫూర్తిదాయక మని, పిట్ట కొంచెం కూత ఘనం అన్న సామెతకు ఈ విద్యార్థులు ఇద్దరు నిలిచారు. ప్రాణాలతో బయట పడ్డ వారు ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం గోల్యాతండాకు చెందిన మాలోత్ సుమలత, మాలోత్ తనూజ్, బికాలనీ తండాకు చెందిన గుగులోత్ బిక్కులు ఉన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురిలో ఇద్దరు భార్యభర్తలు టేకులపల్లి మండలం గోల్యాతండాకు చెందిన బానోత్ భద్రు, బానోత్ అచ్చాలి అన్న విషయం తెలిసిందే. వారి మృతదేహాలను శనివారం వేకువజామున సొంతూరు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య వేకుజామునే వెళ్లి మృతదేహాలకు నివాళుల ర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా సహకారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# గుర్తింపు సంఘంలో జగన్నాథానికి పదవులు లేవు

ఇల్లెందు, ప్రభాతవార్త :

గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా తెలుపుతూ ఉన్నతాధికారులకు రిప్రజెంటేషన్‌ను లింగాల జగన్నాథం చేస్తున్నారని ఆయనకు సంఘంలో ఎలాంటి పదవులు లేవని గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్. రంగనాథ్ స్పష్టం చేశారు. శనివారం ఇల్లెందులో టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. రంగనాథ్ మాట్లాడుతూ లింగాల జగన్నాథంకు పదవులపై రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలకు తెలపగా, ఆయనకు సంఘంలో ఎలాంటి పదవులు లేవని,



ఉన్నట్టు చెప్పితే తప్పుడు ప్రకటనేనని చెప్పారని అన్నారు. లేని పదవులను ఉన్నట్లుగా చూపించి అధికారులకు రిప్రజెంటేషన్ చేయడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. లింగాల జగన్నాథం చర్యలకు కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఆయన చాలా కాలంగా యూనియన్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారని, ఆయనకు సెంట్రల్ కమిటీలో గాని, ఇల్లెందు బ్రాంచిలో కానీ ఎలాంటి హోదా లేదని, వార ఉకేవలం సాధారణ సభ్యుడు మాత్రమేనని, ఏదైనా హోదాతో ఇచ్చిన ప్రకటనకు, యూనియన్‌కు సంబంధం లేదని బ్రాంచి కమిటీ తీర్మానం చేసింది. సమావేశంలో నాయకులు గౌస్‌మియా, జీఎం కమిటీ సభ్యులు, పిట్ సెక్రెటరీలు శ్రీనివాసరెడ్డి, అశోక్, హరిసింగ్, దాట్ల శ్రీకాంత్, బోల, రాము, ఆవుల శ్రీనివాస్, రవి, కలువల వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డి, రామారావు, బాబూరావు, శ్రీనివాస్, లక్ష్మంతవ్, బాలాజి, కనకరాజు, లక్ష్మణ్, మాధవ్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

------

## బ్యాలెట్ నమూనాతో మునుగోడులో ప్రచారం

ఇల్లెందు, ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల్లో కొంపల్లి కల్వకుంట్ల గ్రామ పంచాయతీలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ శనివారం బ్యాలెట్ నమూనాతో టీఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం చేసినట్లు తెలిపారు. వారి వెంట బొమ్మెర రామ్మూర్తి, జీడిమెట్ల వెంకటేశ్, తాత గణేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, యలమద్ది రవి, గిన్నారపు రాజేష్, బొమ్మెర్ల వరప్రసాద్, గుండా శ్రీకాంత్, పానుగంటి రాధాకృష్ణ, కాలె ప్రసాదరావు, తోట కొండలరావు, లింగస్వామి, అశోక్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌తో ఇల్లెందు పట్టణ మాస్టర్ సమావేశం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణ మాస్టర్ ప్లాన్ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో శనివారం కొత్తగూడెంలో సమావేశం జరిగింది. జిల్లా అధికారులతో పాటు ఇల్లెందు మున్సిపాలిటీ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలి, ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణి, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్‌లు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల జారీలో అలసత్వం తగదు

**కామేపల్లి** కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్సై, పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకపు అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఏజన్సీ సర్టిఫికెట్లు కొరకు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ వారం రోజులుగా తిరుగుతున్నప్పటికీ వాటిని జారీ చేయకపోవడంతో తాము నానా అవస్థలు పడుతున్నామని వాపోయారు. సర్టిఫికెట్లు జారీ ఆవశ్యకతను వివరించిన్నప్పటికి రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు స్పందించడం లేదని ఆందోళన నిర్వహించారు.

## వీధి కుక్కల బెడదను అరికట్టండి





కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని గ్రామాలలో కుక్కల బెడద తీవ్రంగా నెలకొంది. విచ్చలవిడిగా స్వైర్య విహారం చేస్తూ బీభత్స్యం సృష్టిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లుతున్న విద్యార్థులను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. సాతానిగూడెం గ్రామంలో కుక్కలు ఇద్దరు విద్యార్థులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలయ్యారు. వీధి కుక్కల బెడదను అధికారులు, పంచాయతీ పాలకవర్గం అరికట్టాలని గ్రామస్తులు మామిడాల మోహన్‌రావు, ఇనపనూరి ప్రసాద్, దాసరి వెంకట నర్సయ్య, మామిడాల దేవలు శనివారం కోరారు.

## మునుగోడు ప్రచారంలో కామేపల్లి మండల నాయకులు

కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

మునుగోడులో ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, కామేపల్లి మండల నాయకులు శనివారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సొసైటి ఛైర్మెన్ తీర్థాల చిదంబరరావు, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బానోత్ రాందాసునాయక్, నాయకులు మూడు కృష్ణప్రసాద్‌నాయక్, గుగులోత్ భాషానాయక్, బి.లక్ష్మీనారాయణ, గోపి సత్యనారాయణ, సర్పంచ్‌లు బి.రవి, బీమా, బాబు పాల్గొన్నారు.




## అనంతరాములుకు నివాళి



ఇల్లెందు, ప్రభాతవార్త :

సీపీఎం నాయకుడు కొడెం అనంతరాములు ఏవో వర్థంతిని ఇల్లెందు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అనంతరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. వజ్జా సురేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. నిబద్దత గల ప్రజా నాయకుడు అనంతరాములు అని కొనియాడారు. అవసరం ఎక్కడ ఉందో చెబితే అక్కడికి వెళ్లి మకాం మార్చుకొని పని చేసేవారన్నారు. కార్యక్రమంలో అనంతరాములు కుమారుడు బోస్, అబ్దుత్ నబి, దేవులపల్లి యాకయ్య, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్‌కుమార్, మన్యం మోహన్‌రావులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పూజలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

నాగుల చవితి పర్వదినం పురస్కరించుకొని భక్తులు పుట్టల్లో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండలం, టేకులపల్లి మండలాల్లో శనివారం భక్తులు వేకువజామునే తలస్నానాలు చేసి పుట్టలో పాలు పోసేందుకు బారులు తీరారు. కార్తీక శుద్ద చతుర్థి రోజున నాగుల చవితిగా పుట్టలో పాలు పోసి దీపాలు వెలిగించి పూజలు చేస్తుంటారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలో నాగుల చవితి సందర్భంగా ఎనిమిది అడుగుల ఎత్తున్న వల్మీకం వద్ద మహిళలు పాలు పోసి పూజలు నిర్వహించడం విశేషం.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా గోడ పత్రికను ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 31 నుంచి నవంబర్ 6 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అవినీతి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను కార్మికులకు వివరించారు. అలాగే అక్రమాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తే ఉత్తమ ఫలితాలు ఉంటాయని సింగరేణి సంస్థకు మంచి పేరు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జి.మోహన్‌రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఎంటీ పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టరు పట్టివేత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ పోలీసులు శనివారం ఇసుక ట్రాక్టరును స్వాదీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సోంపల్లి సమీపంలోని కిన్నెరసాని వాగు నుంచి ఇసుకు తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును గుర్తించి స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 10 ద్విచక్రవాహనాలు సీజ్



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంలో శనివారం భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ వారి ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ ఎస్సై, తన సిబ్బందితో కలిసి వాహనములకు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 10 ద్విచక్ర వాహనములను10 సీజ్ చేసి అట్టి వాహనదారులనకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అధిక పెండింగ్ చలనాలు ఉన్న వాహనదారులతో చలనాలు కట్టించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై పి.వి.ఎన్.రావు వాహనదారులకు తప్పకుండా సరైన వాహన పత్రాలు, హెల్మెట్, నంబర్ ప్లేట్, లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదుయని, మైనరులకు వాహనాలు ఇవ్వరాదు అని తెలియజేశారు.

## కొత్తపోడు నరికిన 8 మందిపై బైండోవర్ కేసులు

### -రూ.23వేల రికవరీ చేసిన అధికారులు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఒక పక్క పోడుభూముల పట్టాల కొరకు అటవీశాఖ, కార్యదర్శులు సంయుక్త సర్వే నిర్వహిస్తుండగా మరో పక్క కొత్తగా పోడు నరుకుతున్న కొంతమందిపై దుమ్ముగూడెం అధికారులు శనివారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుండి రూ.23వేలు రికవరీ చేశారు. కొత్తపోడు నరికితే జరిగే పరిణామాల గురించి దుమ్ముగూడెం అదికారులు మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు కల్పించారు.ఈ గ్రామసభలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. నారాయణరావుపేట, చిన్నఆర్లగూడెం, తదితర



గ్రామాలలో అటవీ ప్లాంటేషన్ మొక్కలను కొంతమంది తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, ఆర్లగూడెం సర్పంచ్ కొర్సా సునీత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపక్తులతో నాగులచవితి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



నాగులచవితి పర్వదినాన్ని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భక్తులు భక్తిప్రక్తులతో ఘనంగా జరుపుకున్నారు. దీంతో శనివారం పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ క్రమంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేందస్వామి ప్రీతిపాత్రమైన ఆవుపాలు, గ్రుడ్డు, ఇతర ప్రసాదాలను తయారు చేసి పుట్టల వద్దకు చేరుకున్నారు. కాగా పలువురు పుట్టల వద్ద బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో పుట్టల వద్ద పాలు పోసి పూజలు జరిపారు. స్థానిక శ్రీ శిరిడిసాయిబాబ దేవాలయం, ఇతర పొలాల్లో నెలకొని ఉన్న పుట్టల వద్ద, సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులు నాగేంద్రునికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడులను చెల్లించుకున్నారు.

## ఆశ్రమ దినసరి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



*దమ్మపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై దినసరి ఉద్యోగులు చేస్తున్న సమ్మెను ఎఐటియుసి, సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస అవసరాలు తీర్చాలని, పెండింగ్ వేతనాలు తక్షణం విడుదల చేసి చెల్లించాలని, ఆరోగ్య భద్రత, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## టైమ్ స్కేల్ సిబ్బందికి చట్టబద్ద సౌకర్యాలు కల్పించాలి




*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న టైమ్ స్కేల్ సిబ్బందికి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శనివారం కళాశాల వద్ద జరిగిన కార్మిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైం స్కేల్ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులా గుర్తించాలని, 2/93 జీవోని సవరించాలని, పెన్షన్ రూ.6వేలు, గ్రాట్యూటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాజు, సత్యనారాయణ రెడ్డి, తిరుపతి, అలీ, ఇస్మాలీ, బూని, అమీర్ భక్షి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన పిఇటి

### నిలదీసిన తల్లిదండ్రులు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



అశ్వారావుపేటలో మహాత్మ జ్యోతిరావుపూలే బాలుర వసతి గృహంలోని ఓ విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయుడు వాతలు తేలేలా చితక బాదాడు. విషయానికి వస్తే రెండు రోజులు క్రితం హాస్టల్‌లో ఆహారం బాగోవడం లేదని మీడియాను ఆశ్రయించగా ఈ విషయంపై చరణ్ అనే విద్యార్థిని పిఇటి కొట్టడంతో బాలుడు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. వారు శనివారం వసతి గృహానికి చేరుకొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నిలదీయగా పిఇటి కొట్టిన విషయాన్ని ఒప్పుకొని క్షమించాలని కోరాడు.




## పత్తి పంటను పరిశీలించిన ఏవో



*దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 29 ప్రభాతవార్త :*

మండలంలో సాగు చేస్తున్న పత్తి పంటలను స్థానిక వ్యవసాయ మండల అధికారి చంద్రశేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు. జగ్గారం గ్రామంలో కారం శ్రీరాములు పత్తి తోటలను వ్యవసాయ శాఖాధికారులు పరిశీలించారు. పత్తి దిగుబడికి కావాల్సి న సూచనలు, సలహాలు రైతులకు అందించారు.వాతావరణం లో అధిక వర్షపాతం కారనంగా పత్తి పంట రంగు మారుతుందని, దీనివలన రైతులకు దిగుబడి విషయంలో ఆందోళన చెందాలల్సి న అవసరం లేదన్నారు. జింకు, మెగ్నీషియంలను కలిపి రెండుసార్లు పిచికారి చేస్తే సరిపోతుందన్నారు. రైతులకు అవసరమైన సూచనలు, సలహాల కొరకు అందుబాటులో ఉన్న పట్వారిగూడెం రైతువేధికలో వ్యవసాయ విస్తరణాధికారి అందుబాటులో ఉన్నారని, ఎప్పుడైనా రైతులు సంప్రదించ వచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఇవో రవీందర్, బాలరాజు, వీరస్వామి, మహేష్ తదితరులు ఉన్నారు.

## మల్కారం రైతువేదికలో అందుబాటులో లేని వ్యవసాయ విస్తరణాధికారి

*దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 29 ప్రభాతవార్త :*

మండలంలో ఉన్న మల్కారం రైతువేధికలో అసలు వ్యవసాయ విస్తరనాధికారి అందుబాటులో ఉండటం లేదని, పంట సమస్యలపై విన్నవించుకునేందుకు రైతులు అనేక పాట్లు పడాల్సి వస్తుందని మల్కారం పరిసరప్రాంత రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా పంటలకు తెగుళ్ళు వచ్చినా లేదా, వ్యవసాయ పంటలకు తగిన సూచనలు కావాల న్నా ఇచ్చే నాధుడే లేరని, రైతుభీమా , రైతుబంధు వంటి నమోదులు చేయలాన్నా అందుబాటుల్లో ఉండటం లేదని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఉన్నతాదికారుల దృష్టికి ఈ విషయం చేరవ శామని ,ఇలాగే పునరావృతం ఐతే గనుక జిల్లా కలక్టర్‌కు నేరుగా ఫిర్యాదులు చేస్తామని రైతులు చెప్పారు. కనీసం ఫోన్‌కాల్స్ లో కూడా అందుబాటులో ఉండటంలేదని, ఎవరి ఫోన:కు ఆన్సర్ చేయరని రైతులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల వ్యవసాయాధికారి స్పందించాలని రైతులు కోరారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



*దమ్మపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ అనుబంధ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. శనివారం జరిగిన ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ నాగుపల్లి గ్రామ పంచాయతీలో సుమారు 100మంది 2002,03,04,05 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్న పోడు రైతులు దరఖాస్తులు ఎన్నిసార్లు పెట్టుకున్నా అధికారులు అనేక రకాల కుంటి సాకులు చెప్పి కాలాన్ని ఎల్లపుచ్చుతున్నారని అన్నారు. గ్రామంలో రైతుల దరఖాస్తులను పరిశీలించి భూములను సర్వేచేసి వారికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్‌కె దస్తగిరి, సంకుపాక ధర్మ, బత్తుల సాయి పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రమతోనే ఉత్తమ ఫలితాలు

### -ఇష్టపడి చదివితే లక్ష్య సాధన

### -'ఫ్రెషర్స్ డే' లో ప్రిన్సిపాల్

*కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 29*

విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటూ తాము ఎంచుకున్న సాదించే క్రమంలో విద్యను ఇష్టపూర్తిగా అభ్యసిసే _ ఉత్తమ ఫలితాలు అందుకోవచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మిట్టకోట సింహాచలం అన్నారు. కారేపల్లిలో గల ప్రభుత్వ జానియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 40 సంవత్సరాలు చరిత్ర గల కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదివి నేడు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నిరంతర శ్రమతో విద్యార్థులు తాము చదువుతున ్న కోర్సులలో పూర్తిస్తాయి అధ్యయనం ఉండాలన్నారు. నేడు జరుగుతున్న వివిద పోటీ పరీక్షలలో వందలాది మంది





యువకులు పోటీ పడుతున్న క్రమంలో సబ్జెక్టులపై పట్టుసాధించాలన్నారు. ఉన్నత చదువులు చదివితేనే సమాజంలో సముచిత స్తానం పొందుతారని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు నూతన విషయాలు తెలుసుకునేందుకు దృష్టి సారించాలన్నారు. నేడు ప్రతి విద్యార్థి సెల్‌ఫోన్ అదికంగా వినియోగిస్తున్నారని ప్రధానంగా విద్య,ఉపాధి అంశాలకు సంబందించి ప్రాదాన్యత ఇచ్చే పరిజ్ఞానం పెంపొందించుకోవచ ్చన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు నడుచుకుంటూ తాము చదివిన కళాశాలతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. 2022 ఇంటర్‌లో 466 మార్కులుసాదించిన మనీషాకు రూ. 1116ల బహుమతిని అందజేసారు అదేవిధంగా వివిద కోర్సులలో యూనిట్ పరీక్షలలో అత్యదిక మార్కులు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ఆహ్వానిస్తూ పర్యావరణ పరిరక్షణకు ముప్పు వాటిల్లితే ముందు తరాలకు జరిగే నష్టాన్ని తెలుపుతూ ఆలపించిన స్వాగత గీతం విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో అధా ్యపకులు జయప్రకాష్, మల్లిక, మోహన్, దుర్గాప్రసాద్, పార్దసారధి, రాంబాబు, జయేధర్, వనతి, పాషా, సిబ్బంది కవిత, యాకయ్య, లక్ష్మీనారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదాం

*కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 29*

సమాజంలో బాలల హక్కుల పరిరక్షణకు అందరి సహకారంతో వారి హక్కులను కాపాడుదామని జిల్లా బాలల హక్కుల పరిరక్షణ విభాగం బాద్యులు నంద్యాల హరిప్రసాద్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు. సింగరేణి మండలం మాదంర పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ బాలల పరిరక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 0-18 వయస్సు గల బాలల హక్కుల పరిరక్షణకు ప్రబుత్వం అమలుచేస్తున్న చట్టాలను అమలుచేయాలన్నారు. ప్రదానంగా



గ్రామాలలో బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా అరికట్టడంలో సమిష్టిగా అందరూ బాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. తల్లిదం డ్రులు కోల్పోయిన అనాధ పిల్లలను ఆదరించటంతోపాటు యాచకవృత్తిలో ఉన్న బాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకరావాలన్నారు ప్రత్యేక అవసరాలు గల బాలలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేకంగా బాలల రక్షణకు దృష్టి సారించిందన్నారు. బాలల న్యాయచట్టం 2015 ప్రకారం 18 సంవత్సరాల బాలలకు సంబందించిన కేసులను విచారించేందుకు బాలల సంక్షేమ కమిటి ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధామణి, మాదార ం ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ, జమీలాబేగం, వార్డు సభ్యులు, గ్రామస్తులు

# అవార్డు గ్రహీతలకు సన్మానం

*వైరా,అక్టోబర్29,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో 2021-22 సంవత్సరానికి గాను సేవా కార్యక్రమాల్లో విశిష్టే సేవలు అందించిన లయన్స్ సభ్యులను వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా జిల్లా మాజీ గవర్నర్ అందించిన అవార్డులు వారికి అందించారు. ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న



లగడపాటి ప్రభాకర్‌ను సభ్యులు అభినందనలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నంబూరి మధు, వుంద్రు శ్యామ్‌బాబు, నూకల శ్రీనివాసరావు, పెనుగొండ



ఉపేందర్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, వై.బుచ్చి రామారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, షేక్ రఫీ, ఏపూరి రాజారావు, నంబూరి శ్రీనివాసరావు, దారా శ్రీనివాసరావు, కర్ణాటక లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మచ్చా రామారావు, యనమద్ది శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, మిట్టపల్లి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

నవంబర్ 5వ తేదీన ఖమ్మంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రతి ఒక్కరు గ్రామాల్లో వాల్‌పోస్టర్లు కరపత్రాలు వాల్ రైటింగ్ కళాబృందం ద్వారా కార్యకర్తలను బహిరంగ సభకు సమీకరించాలన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పిరమై విజన్ పాల్గొంటారని జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొని కేంద్ర రాష్ట్రాల్లో పాలక ప్రభుత్వాలు వ్యవసాయ



రంగంపై విధిస్తున్న పన్నులను మోపుతున్న జీఎస్టీలను పండించిన పంటలకు గిట్టుబాటగు ధర మొదలు అంశాలపై సుదీర్ఘ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్,. మండల కార్యదర్శి శ్రీను, కార్యవరనగ సభ్యులు అంగీకరణ నర్సయ్య, బింగు రమేష్, తుళ్ళూరు నాగేశ్వరరావు, నాయకులు కొలిచలం స్వామి, పప్పల ప్రసాద్, ఎప్పుల పుష్పల తదితరులు పాల్గొన్నారు.




## కోతుల నుండి పంటలను కాపాడండి




*కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 29*

రైతులు సాగుచేస్తున్న పంటలకు సంబందించి కోతుల నుండి రక్షించే క్రమంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం తెలంగాణ రైతు సంఘం తాహాశీల్దార్ కోట రవికుమార్‌కు వినతి పత్రం అందజేసింది. నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణలు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పత్తి, వరి కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు వ్యవసాయ పెట్టుబడులు అధికం కావడంతో గిట్టుబాటు ధరలు లబించక రైతులు ఆర్దికంగా నష్టపోతున్నారన్నారు. పత్తికి క్వింటాలుకు రూ. 12వేలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఈ వ్యవసాయ సీజన్‌లో అధిక వర్షాల ప్రభావంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు లక్ష లోపు ఋణాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కె నరేంద్ర,వడ్డే అజయ్‌బాబు, వజ్జా రామారావు, ముళ్ల ఏకాంబరం, తలారి దేవప్రకాష్, ఎస్‌కె సైదులు సోందుసాహెబ్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



*కారేపల్లి, ప్రభాతవార్త,అక్టోబర్ 29*

మండలంలోని పలు గ్రామాలలో శనివారం నాగులచవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు గ్రామాల సమీపంలోగల దేవాలయాలు. పుట్టల వద్ద మహిళలు తెల్లవారుఝామునే ప్రత్యేకపూజలు చేసి పుట్టలో పాలు పోసారు. కారేపల్లిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఉదయం నండే బారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు ప్రత్యేకంగా ఇబ్బంది కలుగకుండా కమిటి నిర్వాహకులు మండెపూడి శ్రీనివాసరావు,కంచి రమేష్ పర్యవేక్షినంచారు

## ఘనంగా నాగులచవితి

*వైరా,అక్టోబర్29,ప్రభాతవార్త:*



నాగుల చవితి సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో భక్తులు పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి మొక్కులు తీర్చుకొని పూజలు నిర్వహించారు. దేవాలయాలు తెల్లవారుజాము నుండే భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం పిల్లలకు చెవిపోగులు కుట్టించారు.

# రైతులకు కళాజాత ద్వారా ఆర్థిక అక్షరాస్యతసదస్సు





*కల్లూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగారం, మర్లపాడు గ్రామాల్లో ఏపీజీవీబీ చెన్నూరు బ్యాంక్ మేనేజర్ ప్రసన్నకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ జి. కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం కళాజాత ద్వారా రైతులకు ఆర్థిక అక్షరాసత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా పొందే ఉపయోగాలను రైతులకు, ఖాతాదారులకు వివరించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ వికాస్ 666 ద్వారా 6.60 శాతం (వయో వృద్ధులకు 7.10%), వికాస్ 999 ద్వారా 7.00% (వయో వృద్ధులకు 7.50%) వడ్డీ పొందవచ్చన్నారు. క్రాప్ లోన్ ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన 7% వడ్డీ మాత్రమే పడుతుందని, కేంద్ర ప్రభుత్వ నుండి 3% వడ్డీ రాయితీ పొందవచ్చన్నారు. కావున రైతులు వెంటనే బ్యాంక్‌కి వచ్చి పునరుద్ధరణ చేయగలరన్నారు. లేని యెడల వడ్డీ రాయితీ చొప్పున ఋణం పొందవచ్చన్నారు. ప్రధానమంత్రి సురక్ష, జీవన జ్యోతి, ఆటల్ పెన్షన్ యోజనలో ప్రతి ఖాతాదారులు నమోదు కావాలన్నారు. ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసేవారు ఖచ్చితంగా పోలీస్ పంచనామా పొందుపరచాలన్నారు. వ్యాపారం చేసుకునే వారు వాటి అభివృద్ధి కోసం ఎంఎస్ఎంఇ లోన్స్ తీసుకోవాలన్నారు. ఏటిఎం కార్డ్, మొబైల్ బ్యాంకింగ్ యొక్క ప్రయోజనాలు, ఆన్‌లైన్‌లో జరిగే మోసాలు, ఓటీపి నెంబర్ అపరిచితులకు తెలపరాదన్నారు. ఒక వేళ సైబర్ క్రైమ్‌కు గురైతే టోల్ ఫ్రీ నెం. 1930కి వెంటనే సంప్రదించాలన్నారు. మహిళ సంఘాల బలోపేతానికి అధిక ఋణాలు అందజేస్తుందని, కావున ఋణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలగారం సర్పంచ్ కస్తాల సీతానాగలక్ష్మి, మర్లపాడు సర్పంచ్ మోదుగు యశోద, గ్రామ పెద్దలు కస్తాల రాజేంద్రప్రసాద్, మోదుగు వీరయ్య, రైతులు, మహిళ సంఘాల వారు పాల్గొన్నారు.

# నూతన్‌కల్లులో ఘనంగా అయ్యప్ప పడిపూజ





*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 29*

మండల పరిదిలోని నూతన్‌కల్లు గ్రామంలో గణేశుల రవి ఇంటి ఆవరణలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 18 మెట్లును అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెరాస నాయకులు మువ్వా విజయ్‌బాబు, మట్టా దయానంద్ , పాలెపు రామరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## పాఠశాలలో నిర్మాణ పనులను పరిశీలించిన జడ్పిటిసి



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 29*

మండల పరిదిలోని కుర్నవల్లిలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్‌షెడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ పనులను తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, సర్పంచ్ ఐలూరి లక్ష్మీతో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ స్కూల్‌లో కిచెన్‌షెడ్డు, డైనింగ్ హాల్,ప్రహారీ గోడ, స్కూల్ మరమ్మత్తులకు ప్రబుత్వం రూ. 30లక్షల మంజూరి చేసిందని అన్నారు. ఈ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం మధ్యాహ్నబోజనం ,ఏకరూప దుస్తులు నోటుపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు వారి వెంట హెచ్ ఎం శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ పోతురాజు వెంకటయ్య, తెరాస పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, ఐలూరి శివారెడ్డి పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్‌తో కరెంట్ పోల్ విరిగి 12గ్రామాలకు విద్యుత్ అంతరాయం

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

సీతారామ ప్రాజెక్టు కాల్వ పనుల్లో భాగంగా శనివారం సాయంత్రం





జరిగిన బ్లాస్టింగ్‌లో ఖమ్మం నుండి పాతర్లపాడు వైపు వెలుతున్న 33కెవి విత్ లైన్ పై పెద్ద పెద్ద రాతిబండలు పడగా స్ధంభం విరిగి సుమారు 5 గంటలపాటు గ్రామాలకు వెళ్ళె విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని పిండిప్రోలు, కేశవాపురం, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు, జల్లేపల్లి, అజ్మీర్‌తండా, రాకాసితండా, ఏటిఒడ్డుతండా, చంద్రుతండా, జోగులపాడు పలు గ్రామాల్లో 5గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడిందని తిరుమలాయపాలెం సభ్ స్టేషన్ ఏఈ రవికుమార్ తెలిపారు. ఎంతటి రాత్రి సమయమైనా తన సిబ్బందితో కలిసి విద్యుత్ లైన్‌కు మరమ్మత్తులు చేసి శనివారం రాత్రి విద్యుత్‌ను అందిస్తామని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి



*కురవి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని డోర్నకల్ నియోజక వర్గ టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల నాయకులు బత్తుల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా నేడు హైద్రాబాద్‌లోని షాద్‌నగర్‌కు రానున్న నేపథ్యంలో డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల శ్రీనివాస్, రంగన్న గౌడ్, మాలోత్ హరిలాల్, వెంకన్న, గాదె వీరభద్రం, గుగులోతు నవీన్, చందూలాల్, అవినాష్, లక్ష్మయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ వాహనాలకు పోలీస్ ప్రత్యేక స్టిక్కర్లు

*పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలో వివిధ పత్రికల్లో విలేకర్లుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ వాహనాలకు ప్రత్యేక పోలీస్ స్టిక్కర్లు అందజేస్తామని రూరల్ సీఐ హనూక్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలో పనిచేస్తున్న విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో అధిక సంఖ్యలో వాహనాలకు ప్రెస్ స్టిక్కర్లు అంటించి ఉండటాన్ని ప్రస్తావించారు. పత్రికా విలేకర్లు కాని వారు ప్రెస్ స్టిక్కర్లు తొలగించాలని, అలాగే అలాంటి వాహనాలను పోలీస్‌లు జప్తు చేస్తామనిహెచ్చరించారు. కొందరు తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తున్నారని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, ఇటువంటి సంఘటనలకు ప్రోత్సహించే తల్లిదండ్రులపై, వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేస్తామని హనూక్ తెలిపారు. వాహనదారులు తమ తమ వాహనాలను నడిపేటప్పుడు తమ లైసెన్స్, వాహన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు.మండలంలో గంజాయి, పేకాట, కోడి పందెం, ఇసుక మాఫియా లాంటి సంఘటనలకు పాల్పడితే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎస్సై సూరజ్‌తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రికి ప్రత్యేక బస్సు ఏర్పాటు

*పెనుబల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం శ్రీ నీలాద్రీశ్వరస్వామి ఆలయానికి 31వ తేదీ సోమవారం నుండి ప్రతి రోజు సత్తుపల్లి బస్టాండ్ నుండి ఉదయం గం. 6.30లకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నీలాద్రి నుండి తిరిగి ఉదయం గం. 11.00లకు బస్సు బయలుదేరి సత్తుపల్లికి చేరుకుంటుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## కల్లూరులో ఘనంగా నాగులచవితి వేడుకలు



*కల్లూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో భక్తులు నాగులచవితి సందర్భంగా పుట్టలో పాలుపోసి, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, నూతన వధూవరులు ప్రత్యేక పూజలతో దేవుని ఆశీర్వాదం పొందారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పుట్టల వద్దనే ఉండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. ఐదు సంవత్సరాల చిన్న పిల్లలకు చెవిపోగులు కుట్టించి ఫలహారాలను తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళా భక్తులు, దంపతులు మొక్కులను తీర్చుకున్నారు. శివాలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కల్లూరు, చెన్నూరు, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, చిన్నకోరుకొండి, పేరువంచ, ముచ్చవరం, బత్తులపల్లి, పెద్దకోరుకొండి తదితర గ్రామాల్లో ఈ నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి.

## సక్కుబాయికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 29*

మండల పరిదిలోని మల్లవరంకు చెందిన తల్లాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా అంజయ్య మాతృమూర్తి సక్కుబాయి శనివారం మృతిచెందగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ వారి పార్ధీవ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కటి కిరణ్, రఘుపతిరెడ్డి, నరసింహారావు, కృష్ణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ పాదయాత్రను విజయవంతం చేయండి

*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్రను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరులతో ఆయన మాట్లాడారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని శంషాబాద్ నందు జరుగనున్న రాహుల్‌గాంధీ పాదయాత్రకు నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల



సత్యనారాయణ, సూరేపల్లి రవి, మారుతి కోటి, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాథ్, ఉన్నం వెంకటేశ్వర్లు, పర్వత కనకయ్య, గట్టిగొండ్ల వెంకటేశ్వర్లు, భూచక్రవర్తి, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం వర్కర్‌లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్నం భోజన వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మధ్యాహ్నం భోజనం వర క్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమా డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన వర్కర్ల యూనియన్ మండల కమిటీ సమావేశం మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రమా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె విమర్శించారు. మధ్యాహ్నం భోజనం వర్కర్లు అప్పులు చేసి వంటలు చేస్తున్నా సకాలంలో బిల్లులు రాక అనేక



ఇబ్బందులు పడుతున్నారని ఆమె చెప్పారు. మధ్యాహ్నం భోజనం వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5,6 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే మధ్యాహ్నం భోజనం వర్కర్ల యూనియన్ ఆల్ ఇండియా జాతీయ మహాసభలకు అధిక సంఖ్యలో మధ్యాహ్నం భోజనం వర్కర్లు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల మధ్యాహ్నం భోజన యూనియన్ కమిటి అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్ళపల్లి మరియమ్మ, రేపాల సైదమ్మతో పాటు మరొక పది మందితో కమిటిని ఎన్నుకున్నారు. అనంతరం, మధ్యాహ్నం భోజన వర్కర్ల మండల యూనియన్ ఆధ్వర్యంలో వర్కర్లు స్థానిక రావెళ్ళ భవన్ నుంచి ఎమ్మార్వో సెంటర్ వరకు ర్యాలీగా తరలి వెళ్ళి ఎంఆవో రాములుకు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రమ్య, మధ్యాహ్నం భోజనం వర్కర్లు మల్లేశ్వరి, నాగమణి, వెంకట్రావమ్మ, మంగమ్మ, అచ్చమ్మ, పద్మ, సావిత్రమ్మ, ధనలక్ష్మీ, సీతమ్మ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## వాటంటీర్ల శ్రమదానం, ర్యాలీ



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* స్వచ్ఛభారత్‌లో భాగంగా నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం స్థానిక పిఏస్సార్ సెంటర్ నందు శ్రమదానం చేసి వీధులను ఊడ్చి శుభ్రం చేసారు. అంతకు ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి వారు పిఏస్సార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే, ప్రభుత్వ హాస్పిటల్ నందు చిత్తుకాగితాలు, చెత్త చెదారంను, ఇతర వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ పరిసరాలను శుభ్రం చేసుకుని, వ్యాధులకు దూరంగా ఉండి తమ ఆరోగ్యంను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, భరత్, గురవయ్య, ప్రమోద్, భాస్కర్, గ్రంధ పాలకులు రమాదేవి, రవి, లక్ష్మణ్, తిలక్, సూర్యప్రకాష్, కళాశాల ఉద్యోగులు, సిబ్బంది పాషా, లక్ష్మీ, నాగశ్రీ, వెంకటనారాయణ, రాఘవమ్మ, కళ్యాణ్, బాలకృష్ణ, ఎన్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి నందు ప్రభుత్వ సిసిఐ కొనుగోలు కేంద్రంను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చా నర్సింహారావు డిమాండ్ చేసారు. శనివారం తహసీల్దార్ దార ప్రసాదుకు రైతుల సంఘం నాయకులు వినతిపత్రం అందచేసారు. క్వింటా పత్తికి మద్దతు ధర రూ.12వేలు ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు ఇంటూరి శేఖర్, రైతులు ఎస్‌కే.మదార్, మేకల లక్ష్మయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.3లక్షలు నగదు, ఇతర విలువైన వస్తువులు చోరీ

*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి గ్రామం నందు శుక్రవారం రాత్రి రెండు షాపులు, ఒక





ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి రూ.3లక్షలు నగదు, సిసి కెమేరాలు, కంప్యూటర్ హర్డ్ డిస్క్‌లు, ఇతర విలువైన వస్తువులు చోరీ చేసి ఉడాయించారు. శనివారం సదరు బాధితులు నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఒక్కరాత్రి లోనే మూడు చోట్ల దొంగలు పడి చోరీకి పాల్పడటం గమనార్హం. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.నేలకొండపల్లి లోని హోండా షోరూమ్ నందు శుక్రవారం రాత్రి దొంగలు పడి రూ.2లక్షల 50వేలు నగదు, సిసి కెమెరాలతో పాటు కంప్యూటర్, హర్డ్‌డిస్క్‌లు దోచుకుపోయారు. అదే రోజు రాత్రి అక్కడికి సమీపంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి మెకానిక్, ఆటోమొబైల్స్ షాపులో దొంగలు చొరబడి రూ.50వేలు నగదు, ఇతర వస్తువులు, మరొక ఇంటిలో కొన్ని విలువైన వస్తువులు దొంగలు దోచుకుని పారిపోయారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి సిఐ సతీష్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి పోలీసు సిబ్బందితో శనివారం సంఘటనా స్థలంకు చేరుకుని చోరీలు జరిగిన తీరు పై విచారణ జరిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## సత్యనారాయణను పరామర్శించిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు

*జూలూరుపాడు, అక్టోబర్ 29 - (ప్రభాతవార్త):* మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వందనపు సత్యనారాయణను శనివారం తెలంగాణ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు, పెండ్యాల విజయభాస్కర్, కొదుమూరి శ్రీనివాసరావులు పరామర్శించారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం తిరిగి వచ్చిన ఆయనను కాకర్ల వెళ్లి పరామర్శించి దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కంభంపాటి రమేష్, దారా రమేష్, పల్లపోతు సాయిబాబా, మొరిశెట్టి భవాని ప్రసాద్, పసుమర్తి అనంతం, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, పెండ్యాల రామనరసింహారావు, కొదుమూరి మల్లికార్జున్‌రావు, రమేష్, కంచర్ల రామారావు, పెండ్యాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.




## సీసీహెచ్ 999 రకంతో ప్రతి అధిక దిగుబడి



*తిరుమలాయపాలెం,అక్టోబర్ 29, (ప్రభాతవార్త):* క్రిస్టల్ కంపెనీ వారి సీసీహెచ్ 999మేలు రకం పత్తి విత్తనాలు ద్వారా పత్తి పంటలు అధిక దిగుబడి సాధిస్తాయని కంపెనీ జిల్లా మేనేజర్ వినయ్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో చల్ల వెంకటేశ్వర్లు అనే రైతు 4 ఎకరాల్లో క్రిస్టల్ కంపెనీ వారి సీసీహెచ్ 999 రకాన్ని పత్తి పంటను సాగు చేయగా అధిక దిగుబడి సాధించి చీడపీడలను ఎదుర్కొని అధిక వర్షాలను సైతం తట్టుకొని ఎక్కువ దిగుబడి సాధించిందని అన్నారు. రైతులు మేలు రకం విత్తనాలను ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి తగ్గుతుందని అన్నారు. పత్తి పంట క్షేత్ర ప్రదర్శనకి చుట్టుపక్కల ప్రాంతాల రైతులు పాల్గొని పత్తి పంటను పరిశీలించి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కంపెనీ జిల్లా మేనేజర్ వినయ్‌కుమార్, కంపెనీ ప్రతినిధులు దానయ్య, భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నేతల ప్రచారం



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండల టిఆర్ఎస్ నాయకుల బృందం శనివారం చండూరు మండలంలోని గుండ్రేవల్లి లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నాయకత్వంలో ముఖ్య నాయకుల బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను, కూలీలను కల్సి ఎన్నికల ప్రచారం జరిపారు. ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు, కూలీలకు అందచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి చెప్పారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, టిఆర్ఎస్ మండల నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నున్నా వెంకటయ్య మృతి

*నేలకొండపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):* బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పితృవియోగంకు గురైనారు. నున్నా రవికుమార్ తండ్రి వెంకటయ్య (80) శనివారం అనారోగ్యంతో మూటాపురం గ్రామంలోని స్వగృహం నందు మృతి చెందారు. మృతుడు వెంకటయ్యకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.



గం హేమంతరావు, కనకమర్లపూడి ఉపేందర రావు, మన్నె కృష్ణారావు, షేక్.షరీఫుద్దీన్, మన్నె రాధాకృష్ణ, భవనాసి దుర్గారావు, కేవి రెడ్డి, సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, శాఖమూరి రమేష్, గుడిమళ్ళ మధు, బెల్లం పుల్లయ్య వెంకటయ్య మృతదేహంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మాస్టర్‌ప్లాన్

## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్





కొత్తగూడెం, అక్టోబర్ 29 – ప్రభాతవార్త: భవిష్యత్ అవసరాలను, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపకల్పనపై పురపాలక చైర్మన్, వరంగల్ రీజియన్ సహాయ సంచాలకులు, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్, వైద్య, పంచాయతీరాజ్ రవాణా, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్క్‌షాప్ నిర్వహించారు. మాస్టర్ ప్రణాళిక రూపకల్పనపై 23 శాఖల అధికారులు నివేదికలు అందజేయాల్సి ఉందని, కోరబడిన నివేదికలను నవంబర్ 7వ తేదీ నాటికి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి కోసం తయారు చేయనున్న ఈ మాస్టర్ ప్రణాళిక రూపకల్పనలో ప్రజలు, ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని వాస్తవ నివేదికలను తయారు చేయాలని అన్నారు. అసమగ్రమైన నివేదికలు ఇవ్వొద్దని, వాటి వల్ల వాస్తవ ప్రణాళిక తయారు చేయడానికి ఇబ్బంది వస్తుందని అన్నారు. పట్టణాభివృద్ధికి మాస్టర్ ప్రణాళికలు చాలా అవసరమని, భవిష్యత్ అవసరాలను, పట్టణ పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. అన్ని శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని మాస్టర్ ప్రణాళికలో పొందుపర్చాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, పురపాలకశాఖ వరంగల్ రీజియన్ సహాయ సంచాలకులు బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ అంకుషావలి, డీఎంహెచ్‌వో దయానందస్వామి, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డీవో స్వర్ణలత, డీఈ రామకృష్ణ, ఇల్లెందు తహసీల్దార్ కృష్ణవేణి పాల్గొన్నారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు అభ్యర్థులకు ఫిజికల్ ఎఫిషియన్సీటెస్టు

## - ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి

## : ఎస్పీ వినీత్



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 29 – ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టుకు సంబంధించి జిల్లా పోలీస్‌శాఖ తరపున ప్రారంభించబోతున్న ఉచిత శిక్షణ పొందడానికి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్పీ వినీత్ తెలిపారు. దీనికోసం ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు 8919068661 నంబర్‌కు వాట్సాప్ ద్వారా వారి పేరు, హాల్‌టిక్కెట్ నంబర్, ఫోన్ నంబర్, చిరునామాను మెసేజ్ చేసి ఉచిత శిక్షణ పొందడానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష కోసం సుమారు 200 మంది అభ్యర్థులకు 60 రోజులపాటు ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి కోచింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండలంలో ఘనంగా నాగుల చవితి పండుగ



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండలంలోని మొరంపల్లి బంజర్, సంజీవ రెడ్డిపాలెం బూర్గంపహాడ్, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం, గౌతపురం, లక్ష్మీపురం తదితర గ్రామాలలో నాగుల చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి పండుగను పురస్కరించుకొని మహిళలు శనివారం తెల్లవారు జాము నుంచి పుణ్యస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి అలంకరణప్రాయంగా తాంబూలాల్లో పూలు, పండ్లు, గుడ్లు, తీర్థప్రసాదాలతో అందుబాటులో ఉన్న పుట్టలకు పాలు పోస్తూ దీపారాధన చేస్తూ తమ కోరికలు తీరాలని భక్తి శ్రద్ధలతో మొక్కులు మొక్కుకున్నారు.

# చనిపోతూ మరికొందరికి ప్రాణం

## బ్రెయిన్ డెడ్ చెందిన వ్యక్తి అవయవాల ధానంతో కొందరికి ఊపిరి

## తల్లిదండ్రులు నిర్ణయానికి హ్యాట్సాఫ్



ముదిగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త : ముదిగొండ మాజీ సర్పంచ్ ఉసికల సుధారాణి, కాంగ్రెస్ నాయకులు ఉసికల రమేష్‌ల కుమారుడు శ్రీకర్ శుక్రవారం రాత్రి వెంకటాపురం గ్రామ వద్ద రోడ్డు ప్రమాదానిక గురియ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి మెరుగు పడకపోవడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం రాత్రి హైదరాబాద్ తరలించారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తుండగా శ్రీకర్ శరీరం వైద్యానికి స్పందించకపోవడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. బ్రెయిన్ డెడ్ అయితే బ్రతికే అవకాశం లేదని వైద్యులు వివరించారు. తమ కుమారుడి గుండెను తీస్తే ప్రాణం పోతుందని తెలిసి కూడా వారి గుండెను రాయి చేసుకుని హృదయాన్ని ఇతర అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో సాంకేతిక పద్ధతిలో గుండె, కిడ్నీలు, కళ్ళు, కాలేయం అవయాలను సేకరించనున్నారు. తర్వాత ఈ అవయవాలను సేకరించనున్నారు. తర్వాత ఈ అవయవాలను అత్యవసర పరిస్థితుల్లో వారికి అమర్చనున్నారు. చనిపోతూ మరి కొంత మందికి జీవం పోసిన శ్రీకర్ సజీవంగానే ఉండనున్నాడు. కుమారుడు పోయిన పుట్టెడు కష్టంలోనూ గొప్ప నిర్ణయం తీసుకున్న తల్లిదండ్రులను పలువురు ప్రముఖులు అభినందించారు.

# భక్తి శ్రద్ధలతో నాగులచవితి

## -పుట్టకు పాలుపోసేందుకు బారులు తీరిన భక్తులు

## -తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు



ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త అక్టోబర్ 29: నాగులచవితి పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నాగదేవత ఆలయాలు, పుట్టలు, శివాలయాలు, పలు దేవాలయాల్లో పుట్టకు పాలు పోసి భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకను జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే పుణ్య స్నానాలు ఆచరించి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలతో నాగదేవను కొలుచుకున్నారు. ఖమ్మం జిల్లాలో నాగులచవితి సంబరాలు అంబరాన్ని అంటాయి. తెల్లవారుజాము నుంచే పండుగ సందడి మొదలైంది. భక్తులు పుట్టలో పాలు పోసేందుకు బారులు తీరారు. నాగారాధన చేస్తూ భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. పుట్టలో చలిమిడి, ఆవు పాల, పూలు, పండ్లు వేసి తమ భక్తిని చాటుకున్నారు. పుట్ట వద్ద చిన్న పిల్లలు టపాసులు పేలుస్తూ సందడి చేశారు. కొంత మంది ఈ వేడుకను ఇళ్లలో జరుపుకుంటూ ఉంటే, మరి కొందరు పుట్ట వద్ద చేసుకుంటున్నారు. నాగుచవితి రోజున నాగదేవతను ఆరాధించడం వల్ల జాతకంలో ఉన్న రాహు, కేతు దోషాలతో పాటు సర్పదోషం తొలగిపోతుంది. నాగదేవతను పూజించడం వల్ల సంతానం లేని దంపతులకు పిల్లలు కలుగుతారని, పెళ్లి కాని యువతీయువకులు నాగారాధన చేస్తే వివాహం అవుతుందని నమ్ముతారు. నాగేంద్రుడిని పూజిస్తే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు దాని నుండి బయటపడతారని భక్తుల విశ్వాసం. హిందూమతంలో దీపావళి తర్వాత వచ్చే పండుగలలో దీనికే అత్యంత ప్రాధ్యాత ఉంది.నాగులచవితి వేడుకను వైభవంగా జరుపుకోవాలని, తెలుగు లోగిళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.

# సెమిస్ దశకు కబడ్డీ పోటీలు

## హోరా హోరీగా సాగుతున్న మ్యాచ్‌లు

ఖమ్మం ప్రభాతవార్త : పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. కబడ్డీ చూసేందుకు వీక్షకులు ఆసక్తి చూపుతున్నారు. డే అండ్ నైట్ కొనసాగుతున్న పోటీలు పురుషులు, మహిళల విభాగాలలో సెమీస్ దశకు చేరుకున్నాయి.

పోటీలు అద్యంతం రసవత్తరంగా సాగుతున్నాయి. ఆయా జట్టులోని క్రీడాకారులు తమ ఆటతీరుతో వ్యక్తిగత నైపుణ్యాన్ని కనబరుస్తూ శహబాష్ అనిపించుకుంటున్నారు.

### సెమీస్ దశకు పోటీలు:



పూల్ 'ఎ', పూల్ 'బి'ల వారీగా పురుషులు, మహిళల విభాగాల్లో సాగుతున్న పోటీలు సెమీస్ దశకు చేరుకున్నాయి. పురుషుల లీగ్ మ్యాచ్‌లు 20, మహిళల లీగ్ మ్యాచ్‌లు 20ని నిర్వాహకులు రెండవరోజైన శనివారం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ టోర్నమెంట్‌లో 58మంది జాతీయ, అంతర్జాతీయ అనుభవం కలిగిన రిఫరీలు హాజరై ఎలాంటి విమర్శలకు తావులేకుండా పోటీలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్స్ ట్రోఫీకి హాజరైన పురుషులు, మహిళా క్రీడాకారులకు వేరువేరుగా కల్పించిన వసతి బాగుందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు రిఫరీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా సంతృప్తి వ్యక్తమవుతుంది.

పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్‌నిర్వాహక బాధ్యుల్లో ఒకరైన తుళ్లూరి బ్రహ్మయ్య ఒక వైపు పోటీల విజయవంతానికి కృషి చేస్తూనే మరోవైపు తన కామెంట్రీతో పోటీలను రక్తి కట్టిస్తున్నారు. మ్యాచ్‌లు జరుగుతున్న సమయంలో తన అద్భుతమైన వాక్ చాతుర్యంతో ఆకట్టుకుంటున్నారు. సజావుగా సాగుతున్న ఈ పోటీల నిర్వహణకు పీఎస్ఆర్ ట్రస్ట్ బాధ్యులతో పాటు పీఎస్ఆర్ యూత్ బాధ్యులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్,మద్దినేని బేబీ స్వర్ణకుమారిలతో పాటు ఇంకా అనేక మంది పొంగులేటి అనుచరులు, అభిమానులు పోటీల విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.క్రీడాకారులకు, అతిథులకు వీక్షకులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తూ పొంగులేటిపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.

